www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
ఆదివారం 19 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 231 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## బ్యాంకులోని రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య

- బ్యాంకు సిబ్బంది వేధింపులతోనే రైతు ఆత్మహత్య
- బ్యాంక్ అధికారులు పెట్టిన ఇబ్బందితోనే ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం
- బదిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

2 లో..

## సింగపూర్ దేశ పర్యావరణ శాఖ మంత్రి గ్రేస్ ఫ్యూ తో భేటీ అయిన ముఖ్య మంత్రి



((రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 18:**
సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సింగపూర్ దేశ పర్యావరణ శాఖ మంత్రి గ్రేస్ ఫూ హైయిన్ తో శని వారం సమావేశమయ్యారు. తెలంగాణరాష్ట్రంలో ఉన్న అపార పెట్టుబడి అవకాశాలు, భాగస్వామ్యాలపై ఈ 2 లో..

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి18( వెలుతురు):**
ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి



తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని 2 లో..



విజయవాడకు విచ్చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

అమిత్ షాతో కలిసి సీఎం చంద్రబాబు నివాసానికి చేరుకున్న బండి సంజయ్

అమిత్ షా, బండి సంజయ్ లకు ఘన స్వాగతం పలికిన చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో సమావేశమైన అమిత్ షా, బండి సంజయ్

ఈరోజు ఆదివారం ఉదయం విజయవాడలోని ఎన్ ఐ డీ ఎం (NIDM) సదరన్ క్యాంపస్ ప్రారంభోత్సవం, NDRF వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న అమిత్ షా, చంద్రబాబు, బండి సంజయ్, పవన్ కళ్యాణ్

విజయవాడ వెలుతురు జనవరి 18:

# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- జిల్లా కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 18:**
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియాని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని ప్రకటించారు. ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో



పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారిచేసింది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామిజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొంది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామ సభల నిర్వహణ, తదితర అంశాలపై శనివారం నాడు డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను కొన్ని విపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని, ఈ ట్రాప్ లో అధికారులు 2 లో..

## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

- సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగాహైదరాబాద్
- అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జనవరి18( వెలుతురు):**
ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను 2 లో..



## కూలీలెవరో గ్రామాల్లో నిర్ణయించాలి

- డేటా పేరుతో కోతలు విధించడం సరికాదు
- కోటిమంది వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

2 లో..

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

- వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
- లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జనవరి18( వెలుతురు):**
కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర 2 లో..

## సింగపూర్ పర్యటన: ఫ్యూచర్ సిటీ లో 3,500 కోట్ల పెట్టుబడులు

### ఎస్టీటీ టెలి మీడియా గ్లోబల్ డేటా సెంటర్ పెట్టుబడులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 18:**
ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ పర్యటన సందర్భంగా మరో కీలకమైన ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఎస్టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా పి సంస్థ 2 లో..




# ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని

- మంచికోసం మైండ్‌సెట్ మార్చుకోవాలన్న చంద్రబాబు
- మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' ప్రారంభం
- లోకేశ్‌ను డిప్యూటి సిఎం చేయాలంటూ శ్రీనివాసరెడ్డి ప్రతిపాదన

**కడప,జనవరి18( వెలుతురు):**
ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని చేయాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తరతరాలుగా వస్తున్న అలవాట్లు త్వరగా పోవు. మంచి అలవాట్లు పాటించేందుకు చాలా సమయం పడుతుంది. చెడు ఆలోచనలు, చెడు పనులు చేయకుండా మన మైండ్‌ను నిత్యం




మనమే కంట్రోల్ చేయాలి. ఇల్లు, పరిసరాలు బాగుంటేనే మంచి ఆలోచనలు వస్తాయి. ఆహ్లాదకర వాతావరణం ఉంటేనే ఏదైనా సాధించగలం. పని ప్రాంతాన్ని కూడా అందరూ శుభ్రంగా ఉంచుకోవాలని సీఎం సూచించారు. 2 లో..

## సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

- మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం
- దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి



**హైదరాబాద్,జనవరి18( వెలుతురు):**
ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ 2 లో..



## భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే

- పాట్నా సంవిధాన్ సురక్ష సమ్మేళన్ లో రాహుల్

**పాట్నా,జనవరి18( వెలుతురు):**
దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన' 8 లో..

## పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

- పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత
- స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్



**గుంటూరు,జనవరి18( వెలుతురు):**
స్వచ్ఛత అన్నది జీవితంలో భాగం కావాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'స్వచ్ఛంధ్ర – స్వర్ణాంధ్ర' 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్ర్య నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## సింగపూర్ దేశ పర్యావరణ శాఖ మంత్రి గ్రేస్ ఫ్యూ తో భేటీ అయిన ముఖ్య మంత్రి

సమావేశంలో ఇరుపక్షాల మధ్య విస్తృత చర్చలు జరిగాయి.ముఖ్యంగా పట్టణాభివృద్ధి ప్రణాళిలు, మౌలిక సదుపాయాల కల్పన, నీటి వనరులు – నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్లు, తయారీ, పర్యావరణం, స్థిరత్వ, సాంకేతికత సహా వివిధ రంగాలలో తెలంగాణరాష్ట్రం లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, భాగస్వామ్యాలపై చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని తెలుస్తు%శీ%ది,ఈ చర్చల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట రాష్ట్ర ఐటీ & పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రాష్ట్రానికి చెందిన ఉన్నతాధికారులు, సింగపూర్‌లో భారత డిప్యూటీ హై కమిషనర్ పూజ ఎం.టిల్లు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలు, ఆ మేరకు ప్రజా ప్రభుత్వం అనురిస్తున్న కార్యాచరణ పట్ల సింగపూర్ మంత్రి గ్రేస్ ఫూ హైయిన్ ఆసక్తి కనబరిచారు.ప్రధానంగా నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి నిర్వహణ, స్థిరత్వ ప్రణాళికల్లో తెలంగాణతో భాగస్వామ్యం అంశాన్ని సింగపూర్ ప్రభుత్వం పరిశీలిస్తుందని వారు హామీ ఇచ్చారు. ఉమ్మడి ప్రాజెక్టులపై సాధ్యమైనంత వేగంగా ముందుకు పోవాలని, మరింత సమన్వయంతో పని కలిసి చేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. కాగా సింగపూర్ పర్యటనలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుని పలు పెట్టుబడులను ఇక్కడ పెట్టాలని సింగపూర్ కంపెనీలను ఆహ్వానించింది. అందుకు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి, ఇది మంచి పరిణామం అని నిపుణులు చెబుతున్నారు .

**మూసీ ప్రాజెక్టు పై సింగపూర్ ప్రభుత్వం ఆసక్తి**

నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన తదితర ప్రాజెక్టుల్లో భాగస్వామ్యంపై సింగపూర్ ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది. సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఆ దేశ పర్యావరణ శాఖ మంత్రి గ్రేస్ ఫూ హైయిన్ తో జరిపిన సమావేశంలో ఈ అంశాలు చర్చకు వచ్చాయి.

## ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని

'స్వచ్ఛ ఆంధ్ర' కోసం అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కడప జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'మన దేశం పరిశుభ్రంగా ఉండాలని గాంధీజీ తపించారు. ప్రధాని మోదీ సారథ్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాం. పారిశుధ్య సాధన దిశగా దేశ ప్రజలంతా చేతులు కలపాలి. జపాన్‌లో రోడ్లు కూడా ఎంతో పరిశుభ్రంగా ఉంటాయి. అక్కడ కాగితం కూడా జేబులో పెట్టుకుని ఇంట్లోని చెత్తబుట్టలో వేస్తారు. మనం మాత్రం ఇంట్లో ఉండే చెత్తను రోడ్డుపై పోస్తున్నాం. గతంలో ఏ ఊరు వెళ్లినా చెత్తాచెదారం కనిపించేది. గ్రామాల్లో మహిళల పరిస్థితి చూసి ఎంతో బాధపడే వాడిని. ఆరోజుల్లో వంట చేయడం మహిళలకు నరకంగా ఉండేది. దీపం కార్యక్రమం కింద ఆనాడు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. ఇప్పుడు దీపం-2 కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆరోజు మేం ఇచ్చిన నివేదిక మేరకు స్వచ్ఛభారత్ కార్పొరేషన్ తెచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం సేవకులుగా పనిచేస్తామని చాలా మంది వచ్చారు. సమాజహితం కోసం కష్టపడేవారిని మనమంతా గుర్తించాలి.మైదుకూరులో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాం అని అన్నారు. ఇదిలావుంటే విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేశ్‌ని ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేయాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మైదుకూరు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆయన కోరారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ చేస్తున్న కృషిని గుర్తించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. అన్ని రకాలుగా యువతను పోత్సహించే విధంగా ఐటీ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక పరిశ్రమలను ఏపీకి తెచ్చేందుకు లోకేశ్ విశేష కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పార్టీకి, యువతకు భరోసా ఇవ్వాలంటే లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలంటూ సీఎం చంద్రబాబు ఎదుట శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనలు పెట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నదుల అనుసంధానం ద్వారా కరవు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడని, రెండేళ్లల్లో దాన్ని పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమకు గోదావరి నీటిని తీసుకువస్తామని, సీమ రైతులు మీసం తిప్పేలా చేస్తానని సీఎం చెప్పారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకూ గోదావరి నీటిని తీసుకువస్తామని, బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవిత ఆశయమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. కడప స్టీల్‌ఎ÷-లాంట్, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ త్వరలోనే పూర్తి చేసి ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. జనవరి చివరికల్లా వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని, గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని తెలిపారు.

## సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷-డ్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్‌ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్‌ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

# బ్యాంకులోని రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి..)

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 18:**
దేశానికి అన్నం పెట్టే రైతన్న బ్యాంకులో ముందుకొచ్చి బ్యాంకర్లు పెట్టిన బాధలు భరించలేక, గ్రామంలో కుటుంబ సభ్యుల ముందు జరిగిన అవమానాన్ని భరించలేక రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బేల మండలంలోని రేణిగుడా గ్రామానికి చెందిన జదవ్ దేవరావ్ (60) శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఐసీఐసీఐ బ్యాంకులో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ బేలా మండలానికి చెందిన వివిధ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు బ్యాంక్ ఎదుట ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో, బ్యాంక్ అధికారులతో మాట్లాడే వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కష్టపడుతూ వ్యవసాయం చేస్తూ రైతు ఐసీఐసీఐ బ్యాంక్ లో తనకు ఉన్నటువంటి పొలాలను బ్యాంకులో మాడిగేట్ చేసి నాలుగు లక్షల అప్పు తీసుకున్నాడు. ఆరు నెలలకు ఒకసారి వాయిదా పద్ధతిలో రుణాలు చెల్లిస్తూ వచ్చాడు. ఈసారి పంటలు సరిగ్గా పండగ పోవడంతో వాయిదా పద్ధతిలో చెల్లించాల్సిన డబ్బులు రెండు నెలలు ఆలస్యమైంది. ఈ విషయమై బ్యాంక్ అధికారులు




తరచుగా ఇంటికి వెళ్లి రైతును డబ్బులు కట్టాల్సిందని ఇబ్బందులకు గురి చేశారు. మనస్థాపానికి గురైన రైతు పురుగుల మందు తాగి బ్యాంకులోని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. వందల వేల కోట్ల బాకీలున్నటువంటి బడా బాబులకు నోటీసులు ఇస్తారు.. రైతు వద్ద మడిగేట్ చేసుకున్న పొలాన్ని అమ్మిన రూపాయలు 50 లక్షలు వస్తాయన్నారు. ఉన్నటువంటి నాలుగు లక్షల అప్పును రైతును అవమానపరిచే విధంగా చేయడం సరి కాదన్నారు. బ్యాంకా అధికారులు హింసించడం వలన రైతు కారణమయ్యారన్నారు. ఈ విషయమై బ్యాంకు ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందని చనిపోయిన రైతు కుటుంబానికి ఏ విధంగా న్యాయం చేస్తారో తెలియజేయాలని సూచించమన్నారు.

# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి..)

పడకూడదు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఈనెల 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు/ ఫీడ్ బ్యాక్ లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, %వీణూ% కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రీతిలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. అర్హులైన తుది జాబితాలను ప్రకటించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని తెలియ చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. రాష్ట్రం లో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని వారు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు తహసీల్దార్ల వద్ద ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు కాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్నిబదిలీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్రంలో 156 గ్రామాలను మున్సిపాలిటీలలో కలపడం జరిగిందని, ఈ గ్రామాల్లో 2023 -24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్‌ఎస్‌ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషన్నే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# ఫ్యూచర్ సిటీ లో 3,500 కోట్ల పెట్టుబడులు

ముందుకు వచ్చింది. ముచ్చర్ల - మీరా?న్‌పేటలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ క్యాంపస్‌ను స్థాపించేందుకు ఈ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ అవగాహన ఒప్పందంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ త్వరలోనే హైదరాబాద్ డేటా సెంటర్లకు రాజధానిగా అవతరిస్తుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెట్టుబడుల నిర్ణయం తీసుకున్నందుకు ఎస్టీటీ గ్లోబల్ కంపెనీ ప్రతినిధులను అభినందించారు.ప్రపంచ వ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగంలో వస్తున్న వినూత్న మార్పుల్లో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్‌గా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి డి.శ్రీధర్ బాబు సింగపూర్‌లోని ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్‌ను సందర్శించి ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎస్‌టీటీ గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. 100 మెగావాట్ల సామర్థ్యంతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే అత్యాధునిక ఏఐ రెడీ డేటా సెంటర్‌ను ఈ కంపెనీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పనుంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డేటా సెంటర్ సామర్థ్యాన్ని పెంచుకునే సదుపాయం ఇందులో ఉంటుంది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఇది ఒకటిగా నిలుస్తుంది. తెలంగాణతో కలిసి పని చేయటం గౌరవంగా ఉందని ఎస్టీటీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహకంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం అందించే సహకారంతో ఆర్థిక వృద్ధితో పాటు ఉపాధి కల్పన, స్థిరమైన డిజిటల్ భవిష్యత్తు నిర్మించాలనే ఉమ్మడి లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రస్తుతం ఎస్టీటీ జీడీసీ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కంపెనీ కార్యకలాపాలను విస్తరించనుంది. ఈ కంపెనీ దేశంలో వచ్చే పదేండ్లలో దాదాపు 3.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఒక గిగావాట్ సామర్థానికి విస్తరించాలన్న లక్ష్యంతో పెట్టుబడులు పెడుతోంది.

## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ÷లుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్,

(మొదటి పేజీ తరువాయి..)

## భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే

సంవిధాన్ సురక్ష సమ్మేళన్ ' కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ' బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్షం చేస్తున్నాయి.

మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్‌ఎస్‌ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. ' అని రాహుల్ పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్యం÷-ర విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు.

దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

# కూలీలెవరో గ్రామాల్లో నిర్ణయించాలి

**హైదరాబాద్,జనవరి18( వెలుతురు):**
వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించడం దుర్మార్గమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.4కోట్ల మంది కూలీలు ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు. దళిత, గిరిజన, బీసీల నోళ్లు కొట్టడానికి చేతులు ఎట్లా వచ్చాయని మండిపడ్డారు.అప్పు కట్టాలని వేధిస్తే ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన రైతు బ్యాంకులోనే పురుగుల మందు తాగి చనిపోయిండని హరీశ్‌రావు తెలిపారు. రుణమాఫీ అయిపోతే ఈ రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. ఈ రైతును చంపింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. రుణమాఫీ అయిపోయిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ మోసం వల్లే రైతు చనిపోయాడని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ ఇలా అన్ని విషయాల్లో రైతులను రేవంత్ రెడ్డి తీవ్రంగా మోసం చేశాడని విమర్శించారు. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల ఉసురు పోసుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు 10లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. సెంటు భూమి ఉన్నా కూడా కూలీలకు రైతు భరోసా ఇవ్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందని హరీశ్‌రావు అన్నారు. మీరిచ్చే భరోసా ద్వారా వారికి రూ.750 వస్తుంది.. దాని కోసం ఏటా ఇవ్వాల్సిన రూ.12వేలు ఎగ్గొడతామంటే ఎట్లా అని ప్రశ్నించారు. ఎకరం లోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలు కూడా వ్యవసాయ కూలీలే కదా.. వారికి భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కోటి మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణ కూలీలకు కూడా భరోసా అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షలు ముందే ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# సింగపూర్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 18:**
సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అక్కడి తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి , ఎమ్మెల్యే కుందూరు జయవీర్, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంబర్ పేట్ నియోజక వర్గం ఇంచార్జ్ డాక్టర్ రోహిణ్ రెడ్డి తదితరులు ఉన్నారు. సింగపూర్ గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) అధ్యక్షుడు గడప రమేశ్ బాబు,సొసైటీ కార్యవర్గంతో పాటు పెద్ద సంఖ్యలో తెలంగాణ ప్రవాసులు పాల్గొన్నారు.

సింగపూర్ తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ బృందం





# గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మరియు వ్యవసాయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఒకరోజు వర్క్‌షాప్






**హైదరాబాద్, వెలుతురు 18 జనవరి :**
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ (NIRDPR) "గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ మరియు వ్యవసాయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)" అనే అంశంపై ఒక-రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించింది. వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ మరియు స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి)లలోని కీలక సవాళ్లను పరిష్కరించడంలో. వర్క్‌షాప్ లక్ష్యాలను మరియు AIలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE) యొక్క విజన్‌ను వివరించిన NIRDPR డైరెక్టర్ జనరల్ అయిన Dr. జి నరేంద్ర కుమార్ ఐఏఎస్ స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. J. R. K. రావు, ఐఏఎస్ (రిటైర్డ్), OSD-కమ్-ఇంటీరిమ్ కోఆర్డినేటర్, AIలో CoE, గ్రామీణ పాలనలో AI ఏకీకరణకు సంబంధించిన వర్క్‌షాప్ మరియు రోడ్‌మ్యాప్ నుండి అంచనాలపై అంతర్దృష్టులను అందించారు. ప్రారంభోపన్యాసం ఎన్.ఎన్. సిన్హా, ఐఏఎస్ (రిటైర్డ్), భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మాజీ కార్యదర్శి. గ్రామీణ జీవనోపాధి మరియు పాలనను పెంపొందించడంలో AI యొక్క పరివర్తనాత్మక పాత్రను అతను హైలైట్ చేశాడు, సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించగల సామర్థ్యాన్ని నొక్కి చెప్పాడు. సాంకేతిక సెషన్‌లలో AIలో CoE స్థాపనపై ఐఏఎస్, డైరెక్టర్ జనరల్, NIRDPR ద్వారా ప్రదర్శన ఉంది, ఆ తర్వాత విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ (డా.) శివేందు అభివృద్ధి కోసం AI సాధనాలపై వర్చువల్ సెషన్‌ను కలిగి ఉంది. సౌత్ ఫ్లోరిడా, USA. వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ మరియు స్వయం సహాయక సంఘాలు అనే ఐదు అంశాలకు సంబంధించిన కీలక సవాళ్లు మరియు అవకాశాలపై నిపుణులు చర్చించారు. RD&PR సెక్రటరీ / ప్రిన్సిపల్ సెక్రటరీ / డైరెక్టర్ల క్యాడర్‌లలో వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 12 రాష్ట్రాల ప్రతినిధులు ఎం. రఘునాదన్ రావు, తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ కార్యదర్శి AI పరిష్కారాల ద్వారా పరిష్కరించగల నిర్దిష్ట సమస్య ప్రకటనలను సమర్పించారు. ప్రతి నేపథ్య ప్రాంతానికి మూడు కీలక సమస్యలు గుర్తించబడ్డాయి మరియు ఉపకమిటీలు చర్య తీసుకోదగిన AI-ఆధారిత వ్యూహాలను నిర్వచించడానికి ప్రతిపాదించబడ్డాయి. సబ్‌కమిటీలను ఏర్పాటు చేయడం, రాష్ట్ర భాగస్వామ్యాన్ని పెంపొందించడం మరియు CoE కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంపై చర్చతో వర్క్‌షాప్ ముగిసింది. వారి ముగింపు వ్యాఖ్యలలో, డాక్టర్ జి. నరేంద్ర కుమార్, ఐఏఎస్, AI ఆధారిత గ్రామీణ పరివర్తనను నడపడానికి సహకారం మరియు ఆవిష్కరణల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సుస్థిర గ్రామీణాభివృద్ధికి సాంకేతిక అనుసంధానం యొక్క కొత్త శకానికి నాంది పలికిన డా.ఎం.వి.రవిబాబు ధన్యవాదాలతో వర్క్‌షాప్ ముగిసింది.



## రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ .

**హైదరాబాద్ వెలుతురు జనవరి 18:**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని తన నివాసంలో తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్. మోహన్ నారాయణ గారి ఆధ్వర్యంలో వచ్చిన సభ్యులు రాష్ట్రంలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను అమలు చేయాలని మంత్రి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు చేసిన విజ్ఞప్తి పై మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. నరసరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ కే. యాదయ్య గౌడ్, సభ్యులు కే. నాగమాంబ, చంద్రశేఖర్, అప్పారావు, జె. రవీందర్ లు పాల్గొన్నారు.

# యువతకు బంగారు భవిష్యత్తును అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి






(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 18:**
తెలంగాణ రాష్ట్రంలో యువతకు బంగారు భవిష్యత్తును అందించడమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలను అడియాసలు చేసి ఉద్యోగాలు ఇవ్వకుండా గాలికి వదిలేస్తే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాది లోపు 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని భట్టి విక్రమార్క చెప్పారు,రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద టీజీఎస్పీడీసీఎల్ సంస్థ ద్వారా ఎంపికైన పలువురు అభ్యర్థులకు నియామక పత్రాలు శనివారం అందజేశారు, ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, అధికారులు, ఎంపికైన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 18:**
సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనంపొందగలుగుతున్నారని, ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధుయాష్కీ గౌడ్ సంప్రదించగా స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. ఎల్బీనగర్ సద్గురు నగర్ కు చెందిన కె. కైలాష్ (రూ.60, 000/-), వనస్థలిపురం శ్రీరామ్ నగర్ కాలనీ చెందిన శక్తి రోహన్ (40,500/-), హయత్ నగర్ కు చెందిన షేక్ అశ్వక్ (25,000/-) , వనస్థలిపురం కు చెందిన లక్ష్మమ్మ (60,000-/) లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుట్ల నరసింహ యాదవ్, కొండోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




ఈనెల 19న(ఆదివారం)
మునుగోడులో
ఉచిత కంటి వైద్య శిబిరం
మునుగోడు నియోజకవర్గ (మునుగోడు, చండూరు, గట్టుప్పల్ మండలాల ప్రజలకు మాత్రమే) ప్రజలకు శుభవార్త. ఈనెల 19న(ఆదివారం) మునుగోడు లో ఉచిత కంటి వైద్య శిబిరం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి మరియు ఫీనిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు
సమయం:-
ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు
వేదిక:-
కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయం మునుగోడు
గమనిక:-
గ్రామాల నుండి పేషెంట్ వైద్య శిబిరానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు. కంటి పరీక్షల అనంతరం ఉచిత ఆపరేషన్ సౌకర్యం కూడా కలదు
ముఖ్య గమనిక:-
వైద్య శిబిరానికి వచ్చే ప్రతి పేషెంట్ తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రాగలరు

## సంపాదకీయం..

# మంచుగడ్డలా కరిగిపోతున్న విపక్షాల ఐక్యత !

విపక్షాలు ఉమ్మడిగా ప్రజల సమస్యలపై పోరాడడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. పార్లమెంట్ గత శీతాకా సమావేశాల్లో అర్థం లేని చర్చతో అర్థాంతరంగా ముగించేలా చేశారు. రేపటి బడ్జెట్ సమావేశాలు కూడా ఇంతకన్నా గొప్పగా ఉంటాయనుకోవడం భ్రమే. ఎందుకంటే విపక్షాలు ఒక ఎజెండాతో పోతున్నాయి. అధికారపక్షం మరో ఎజెండాతో వస్తోంది. ఈ క్రమంలో అసలు ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ అధికార పక్షం వాటిని పక్కకు పోయేలా చేస్తోంది. చర్చకు రాకుండా చేస్తోంది. ఈ క్రమంలో అధికార పక్షాన్ని నిలదీసే శక్తియుక్తులు విపక్షాల్లో కనిపించడం లేదు. కేవలం రచ్చ చేయడం, వాకౌట్ చేయడం, పార్లమెంట్ ముందు ధర్నా చేయడమే తమ పోరాటంగా మలచు కుంటున్నారు. అందరి లక్ష్యం అధికారమే తప్ప..దేశం, ప్రజలు అన్న ఎజెండా కనిపించడం లేదు. బహుశా ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి భారతదేశంలో మునుపెన్నడూ లేదు. ప్రజలను పట్టించుకోని పాలకులు, ప్రతిపక్షాలను చూస్తున్నాం. ప్రతిపక్షమంటే విమర్శలు చేయడం, పాలకపక్షం అంటే అధికారాన్ని తనివితీరా అనుభవించడం అన్నది రూఢి చేసుకున్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌తో విపక్షాలను ఐక్యం చేసినా అది బలంగా ముందుకు సాగలేక పోతోంది. గత పదేళ్లుగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తీరు చూస్తుంటే ఇది అర్థం చేసుకోవచ్చు. ప్రధాన సమస్యవేవీ చర్చించవడం లేదు. ద్రవ్యోల్బణం, రూపాయి పతనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటివి ఎన్నో సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. నిజానికి పాలకపక్షం గట్టిగా ఉంటే అధికారపక్షం భయంగా ఉంటుంది. నిర్ణయాలు తీసుకునే ముందు జాగ్రత్త వహిస్తుంది. అయితే మోడీ అధికారం చేపట్టాక ఆయనకు అన్నీ కలసి వస్తున్నాయి. గట్టిగా విపక్షం లేకుండా పోయింది. విపక్షం ఉన్నా నిలదీయలేదన్న భరోసా దక్కింది. అసలు పార్లమెంట్‌కు వచ్చి గట్టిగా నిలబడి సమాధానం చెప్పే అవకాశం కూడా మోడీ కల్పించుకోవడం లేదు. పార్లమెంట్ సమావేశాల సమయంలో మోడీ ఎప్పుడూ కనిపించడం లేదు. ఇక ఏదైనా సమస్య లేవనెత్తితే ఎదురుదాడి రాజకీయాలతో సరిపుచ్చు తున్నారు. ఇలా దేశం అంటే పాలకులు,ప్రతిపక్షం అన్న విధంగా మారింది. ప్రజలు, వారి సమస్యలు, దేశం గాలికి ఎగిరిపోయింది. ఈ క్రమంలో విపక్షాల మధ్య ఐక్యత కూడా ఐసుగడ్డలా కరిగిపోతోంది. ఢిల్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి అని ప్రధాన పార్టీల నేతలు ఇప్పటికే వ్యాఖ్యానించారు. కాబట్టి ఇకముందు కూటమి అన్నది ఉండదు. మొత్తంగా ఇండియా కూటమి మూడునాళ్ల ముచ్చటే అని తేలిపోయింది. విభిన్న సిద్దాంతాలు, అభిప్రాయాలు గల దాదాపు 24 పార్టీలు ఏకంకావడమే గొప్ప. జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ సూచనతో కేంద్రంలో బిజెపిని 2024 పార్లమెంటు ఎన్నికలలో ఓడించడమే లక్ష్యంగా కూటమి ఏర్పడింది. అనూహ్యంగా నితీశ్ మోడీ చంకలో చేరడంతో కూటమిలో కాంగ్రెస్ పెద్దన్నపాత్ర వహించాల్సి వచ్చింది. కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఎన్నుకోవా లన్న భావన అదిలోనే దెబ్బతింది. ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన మమతా బెనర్జీ మొదటినుంచి ఇండియా కూటమిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ పెత్తనం ఆమెకు అసలే ఇష్టం లేదు. ఇక కమ్యూనిస్టుల పాత్ర కూడా అంతంతమాత్రమే. ఏచూరి మరణంతో అదికూఆడా లేకుండా పోయింది. బెంగాల్‌లో అసెంబ్లీ గానీ, పార్లమెంటు ఎన్నికలు గానీ ఏ ఎన్నికల్లో అయినా ఒంటరిపోరే తమ సిద్దాంతంగా లెఫ్ట్ పార్టీల నేతలు ఎంచుకున్నారు. బెంగాల్‌లో 34 ఏళ్ల అధికారంలో ఉన్నా.. నానాటికీ వామపక్షాలు కనుమరుగు అవుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పొత్తులో ఒక్క అసెంబ్లీ సీటు గెలిచారు. ఎపిలో అలాంటి అవకాశం కూడా లేదు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు కాలం చెల్లింది. బెంగాల్‌లో 48ఏళ్లుగా అధికారానికి దూరమై ఏ ఏటికాయేడు పతనమై.. ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లతో కలిసినా కనీసం ఏ ఎన్నికలలోనూ విజయాన్ని అందుకోలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల నాటికి కూటమిలో కీలక పార్టీలు బిజెపికి దీటుగా ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న లక్ష్యం లేకుండా పోయింద. ఆమ్‌ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ పరిస్థితి మరోలా ఉంది. ఇష్టం లేకుండానే కూటమిలో చేరినా...లోక్‌సభ ఎన్నికల నాటికి ఢిల్లీలో పొత్తు.. పంజాబ్‌లో లేదు అన్నట్లు వ్యవహరించారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఒంటరి పోరాటానికే సిద్ధమయ్యారు. ఆయనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్, మమతా బెనర్జీలు మద్దతు పలికారు. ఢిల్లీలో కాంగ్రెస్ కన్నా ఆప్ బలంగా ఉందన్న వాదనను వీరు తీసుకునివచ్చారు. కాంగ్రెస్‌తో ఉన్నట్లే ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆ పార్టీకి చెక్ పెట్టే ధోరణిలోనే అఖిలేశ్ వ్యవహరించారు. మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమితో ఆ పార్టీపై ప్రతిపక్షాలలో ముఖ్యంగా కూటమి పార్టీలలో పూర్తిగా నమ్మకంపోయింది. కాంగ్రెస్‌కు దాదాపు అన్ని పార్టీలు దూరమవుతున్నాయి. జమ్మూకశ్మీర్÷–లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కలిసినా, మహబూబా ముఫ్తీ ఒంటరి పోరుకు దిగారు. వయో భారం, అనారోగ్యం కారణంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ అంత చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడం లేదు. ఎన్‌సిపిను అజిత్ పవార్‌వర్గం చీల్చిన తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత శరద్ పవార్ ఇంటికే పరిమితమయ్యారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమి పూర్తిగా రద్దయి పోయినట్లయింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రెండు టర్మ్‌లుగా అధికారంలో ఉంటోంది. పదేళ్లుగా కాంగ్రెస్ ఒక అసెంబ్లీ స్థానం కూడా గెలవలేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి, ఆమ్‌ఆద్మీ పార్టీకి మధ్యే అన్నట్లుగా కన్పిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోటీకి సిద్ధమైంది. ఇదో రకంగా ఆప్‌ను దెబ్బతీసే చర్యగానే చూడాలి. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలంటే.. ఆమ్‌ఆద్మీ పార్టీకి గంపగుత్తగా మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో కీలక పార్టీలు నిర్వహించాయి. దీంతో సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన ఉద్ధవ్ పార్టీ ఆమ్‌ఆద్మీ పార్టీకే మద్దతుగా నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ఏకాకి అయింది. ఆ పార్టీకి ఆఖరుకు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా దూరమైంది. ఇండియా కూటమి అన్నది కేవలం పార్లమెంటు ఎన్నికల కోసం ఏర్పడిం దని ఆయన ప్రకటించారు కూడా. దీంతో ఇండియా కూటమి ముక్కచెక్కలైనట్లు స్పష్టమైంది. అయితే కూటమి కట్టడం వల్ల మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లాభించిందనే చెప్పాలి. అవసానదశలో ఉన్న ఆ పార్టీ విపక్ష స్థాయికి ఎదిగింది. ఇప్పుడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అన్ని పార్టీలు కూటమి నుంచి వైదొలిగినా కాంగ్రెస్‌కు వచ్చే నష్టం లేదు. కుటుంబం లోని ముగ్గురు సభ్యులు పార్లమెంటులో ప్రవేశించారు. ఇలా అన్ని పార్టీలు కుటుంబపార్టీలుగా మారాయి. కాబట్టి ప్రజలకన్నా కుటుంబ సమస్యలకే వీరు ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్లమెంటులో సమస్యలపై చర్చ కూడా అందుకే మొక్కుబడిగా సాగుతున్నాయి. విపక్షాల అనైక్యతను మోడీ తనకు అనుకూలంగా మలచుకుని మూడోసారి ప్రధానిగా దేశాన్ని ఏలుతున్నారు. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కూడా మోడీని నిలదీసే విషయంలో ముందుకు రారని తేలిపోయింది. మొత్తంగా అధికార పక్షాన్ని గట్టిగా నిలదీసే విపక్షం దేశం లేకపోవడం ప్రజల దౌర్భాగ్యం కాక మరోటి కాదు.

# సర్వ మత సమ్మేళనం "విశ్వనిర్మల ధర్మం"

*ధర్మో రక్షతి రక్షితః అనే సూక్తి వాల్మీకి రచించిన రామాయణంలోని ఒక శ్లోకం లోనిది.*

*దీని అర్థం - ధర్మాన్ని మనం రక్షిస్తే, అది మనల్ని రక్షిస్తుంది అని.*



ధర్మాన్ని కొందరు మతం, అనే అర్థంలో వాడుతారు. అది సరియైనది కాదు. ధర్మం మతం కన్న మిన్నయైనది. ప్రపంచంలో ఎన్నో మతాలున్నాయి. అవి వాటిని నమ్మేవారికి పరిమితమైనవి. కాని ధర్మం ప్రపంచ ప్రజలందరికి సంబందించినది. ప్రాణులన్నింటికి సంబందించినది, పంచభూతాలకు సంబందించినది.

నారాయణ ఉపనిషత్తు ప్రకారం – 'ధర్మమే సర్వ జగత్తుకు ఆధారము'.

'మనుస్మృతి' ప్రకారం ధైర్యం, క్షమ, సంయమనం, అస్తేయం, శౌచము, ఇంద్రియ నిగ్రహం, విద్య, సత్యం, క్రోధ రాహిత్యం, సంశయం లేకుండా ఉండుట. ఈ పదింటిని జీవితంలో ధరించుటయే(పాటించుటయే) ధర్మం.

ఇదే పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి ప్రవేశ పెట్టిన "విశ్వ నిర్మల ధర్మం" నేపథ్యం.

అందుకనే "సహజయోగం ఏ ఒక్క మతానికో చెందినది కాదు. ఇది సర్వమత సమ్మేళనం. సర్వమతాల సారం. ఎందరో అవతారపురుషుల ప్రబోధాలు, ఎందరో సద్గురువుల,మత ప్రవక్తల బోధనల సారాంశాన్ని ఏకీకృతం చేసి, మరియు సమ్మిళితం చేసే ఏకైక ధార్మిక సంగమం సహజయోగం.

ఇంతకు మునుపు మనిషి ఏ మతానికి సంబంధినవాడైనా సరే. తన మత సారాంశాన్ని సహజ యోగంలోకి వచ్చిన తరువాత అనుభూతి చెంది తను ఆచరించే మతంలో వున్న దాన్ని తనలో వాస్తవంగా జాగృతి చేయబడటాన్ని గమనిస్తాడు.

ఇప్పటివరకు అవతార పురుషుల పేరుమీదనే ఆయా మతాలు వ్యక్తీకరింపబడుతున్నాయి.

అవతారపురుషులే కాదు. తమకు తాము జగద్గురువులుగా భావించుకుంటున్న, ప్రకటించుకుంటున్న పీఠాధిపతులు కూడా, సర్వ మతాలు ఒక్కటే, భగవంతుడు అనేవాడు ఒక్కడే, మనుష్యులంతా ఒక్కటే అని తమ ప్రవచనాలలో,ప్రభోదనల్లో ఏ ఒక్కరైనా అది ఆచరించి నిరూపించడానికి ఏ ప్రయత్నమైనా చేశారా ....అంటే అలాంటిదేమీ కనపించదు. పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి, గురువుగా తాను ప్రబోధించిన సూత్రాలను, ఆదర్శాలను, ధర్మాలను, తాను స్వయంగా ఆచరిస్తూ, తాను స్థాపించిన సహజయోగంలో వాటిని ఆచరణీయమైన అంతర్భాగంగా చేశారు. సహజయోగంలో స్థిరపడిన ఏ సహజయోగికి తాను ఏ కులమో, ఏ మతమో అనే విషయమే జ్ఞాపకం రాదు. ఎందుచేతనంటే అన్ని మతాల గురువులను, అవతారమూర్తులను కూడా తమ అంతర్గత సూక్ష్మ శరీరంలోని చక్రాలలో అధిష్టాన దేవతలుగా గుర్తించి వారు సాధన చేసే రోజువారీ ధ్యానంలో వారిని పూజిస్తున్నారు,ప్రార్థిస్తున్నారు, వారి గుణ గణాలను, వారి ప్రభోదనలను తమలో స్థిరపరచుకునే ప్రయత్నం చేస్తున్నారు.

మన అందరిదీ ఒకే మతం, ఒకే రంగు, ఒకే జాతి కాకపోయినా, అందరినీ సృష్టించిన ఆది దంపతులు ఒక్కరే.

అప్పుడందరిది ఒక్కటే మతం. ఒకటే అభిమతం. ఒకటే కుటుంబం. అదే విశ్వనిర్మల ధర్మం. ఇది అర్థం చేసుకోవాలన్నా,ఆచరించి చూపించాలన్నా, ప్రజలు సహజయోగంలోనికి వస్తేనే సాధ్యమవుతుంది. అలా జరిగిన నాడు మనది భూతల స్వర్గమే.

ఒకసారి మనం విశ్వనిర్మల ధర్మాన్ని అంగీకరిస్తే అప్పుడుమనం ఈ చిన్న చిన్న కుల ప్రస్తావనలు, సంప్రదాయాలు, జీవం లేని పాత కట్టుబాట్లు, మన ఆత్మకు సరిపోని అన్ని విషయాలను మరచిపోతాము. ఏదైతే ఆత్మకు అంగీకారమౌతుందో వాటినే ధర్మ సూత్రాలుగా అంగీకరించాలి. అంతే ! శ్రీ మాతాజీ నిర్మలాదేవి ప్రవచనాల ప్రభావంతో సహజయోగులు సాధించినదంతా విశ్వనిర్మల ధర్మం సారమే. ఇంతవరకూ స్థాపింపబడిన మతాలన్నీ వాస్తవంగా ఎంతో గొప్ప గొప్ప అవతరమూర్తులచే స్థాపింపబడినవే. అవన్నీ గొప్పవే. కానీ ఆ మతాలన్నీ కొందరిచేత వ్యక్తీకరించ బడ్డాయి. దానికి కారణం మొట్టమొదటిది %-% వారికి ఆత్మ సాక్షాత్కారం ఇవ్వబడలేదు.మానవ జన్మ పరమార్ధమే ఆత్మ సాక్షాత్కారం పొందడం. మనిషి వెన్నెముకలో నిద్రాణ స్థితిలో వున్న కుండలినీ శక్తిని జాగృతి చేసి బ్రహ్మరంధ్రాన్ని ఛేదించి సహస్రర చక్రాన్ని తెరచి బాహ్య పరంగా వున్న పరమాత్మ శక్తితో ఏకీకరణ కావడమే ఆత్మ సాక్షాత్కారం.

అయితే వచ్చిన చిక్కేమిటంటే విశ్వ నిర్మల ధర్మం ఒక "మతం" అని చెబితే ప్రజలు ముందు కొద్దిగా సంశయిస్తారు. మతం తీసుకోవాలి కాబోలు అనుకుంటారు. సహజయోగంలోనికి రావాలంటే మతానికి సంబంధించిన ఆచార వ్యవహారాలు, నియమ నిష్టలు అనుసరించాలి కాబోలు అని అనుకుంటారు. కానీ ఇందులో ప్రత్యేకంగా పాటించే సంప్రదాయం ఏమీ లేదు. కేవలం మనిషి ఆత్మకు సౌకర్యవంతమైనవి, మన ఆధ్యాత్మిక ఎదుగదలకి ఉపయోగపడేవి మాత్రమే.

ప్రపంచంలో మొట్టమొదటి సారిగా స్పెయిన్ దేశంలో 31.05.2006 లో విశ్వ నిర్మల ధర్మం ఒక మతంగా అధికారికంగా రిజిస్టర్ కాబడి గుర్తింపబడింది. ఇదే విశ్వ నిర్మల ధర్మం ఒక మతంగా గుర్తింపబడదానికి వేసిన మొదటి సోపానంగా చెప్ప వచ్చును.

పరమపూజ్య శ్రీ మాతాజీనిర్మలా దేవి ప్రవేశ పెట్టిన సహజ వివాహాల ప్రధాన ఉద్దేశ్యమే అది. దేశ విదేశాలకు చెందిన యువశక్తి యువతీ యువకుల మధ్య కుల, మత, జాతి,వర్ణ, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా సహజయోగ సాధన ద్వారా సంతరించుకున్నచైతన్యానుభూతి, వైబ్రేషన్స్ ద్వారా వారికి సరిపడిన భాగస్వామితో వారి పరస్పర అంగీకారంతోనే వివాహాలు జరిపించేవారు. వారు నిరాకారరూపంలో వున్నా, విశ్వ నిర్మల ధర్మ సూత్రాల ప్రకారం ఇప్పటికీ ఆ సంప్రదాయం కొనసాగుతోంది.

పరమపూజ్య శ్రీ మాతాజీ నిర్మలా దేవి గారు కేవలం ఒక ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు.

ఊరూరా తిరిగి, విదేశాలలో పర్యటించి తాను నమ్మిన సత్యాన్ని, ధర్మాన్ని స్వయంగా ఆచరించి చూపించిన జన్మతః ఆత్మసాక్షాత్కారం పొందిన గురువు ఆమె. సర్వ మానవ సౌభ్రాతృత్వం, సర్వమత, సర్వధర్మ సంస్థాపనను కేవలం ప్రచారం కోసం, ప్రవచనాల కోసం చెప్పటం కాదు. తూ.చ తప్పకుండా, అక్షరాలా చెప్పింది మనసా, వాచా, కర్మణా ఆచరించి చూపించాలి. అలా చేయగలిగేది సహజయోగం. అదే శ్రీ మాతాజీ నిర్మలాదేవి స్థాపించిన విశ్వనిర్మలధర్మం. ప్రవక్తలందరూ చెప్పిన ధర్మాలన్నీ ఒకే చెట్టుకు పూసిన పువ్వులే అయినప్పటికీ, ఎవరికి తోచిన పువ్వును వారు కోసుకుని వివిధ మతాలను స్థాపించుకుని, వాటి ప్రవక్తలు ప్రవచించిన మూల సూత్రాలను పక్కదారి పట్టించారు. శ్రీ మాతాజీ నిర్మలాదేవి అటువంటి వాటినుండి వాస్తవాన్ని , అసలు సత్యాన్ని సహజయోగం ద్వారా బహిర్గత పరచారు. ప్రపంచ వ్యాప్తంగా అమెరికా గానీ, రష్యా గానీ, చైనాగానీ, లేక అరబ్ దేశాలు గానీ సహజయోగసాధకులందరూహిందూదేవతలను, అల్లాను, క్రీస్తును, బుద్ధుడిని, మహావీరుని, గురునానక్ నుఅందరినీ సమానంగా, అందరూ ఒక్కటే అనే భావనతోనే ఆరాధిస్తారు. వివిధ కులాల మధ్య,విభిన్న మతాల మధ్య,వివిధ జాతుల మధ్య ద్వేషాలు,పగలు, ప్రతీకారాలు అనేవి కేవలం మతోన్మాదుల సృష్టి. అటువంటి వారే విశ్వ నిర్మల ధర్మ సిద్దంతాలకు వ్యతిరేకులు. మతం కోసం,మారణహోమం చేయమని , యుద్దాలు చేయమని ఏ మత గ్రంథాలలోనూ రాయబడి లేదు. ఏ మత ప్రవక్తలు,ఏ అవతార మూర్తులు ప్రభోదించలేదు. మతం పంచేది,పెంచేది ఒకరిపట్ల ఒకరి ప్రేమ మాత్రమే.రామాయణ,భారతం లాంటి గ్రంధాలను రాముడు,కృష్ణుడు రాయలేదు.బైబిల్ ని ఏసు క్రీస్తు,ఖురాన్ ని అల్లా రాయలేదు.అవన్నీ భగవదనుగ్రహం తో,భగవంతుని అభీష్టంతో మానవ కళ్యాణం కోసం.జన హితం కోసమే రాయబడ్డాయి.

అన్ని మతాలలోని మూల సారాంశం – "నిన్ను నీవు తెలుసుకో". అదే సత్యం. భగవంతుడనేవారు ఎక్కడో కాదు, నీలోనే ఆత్మగా ఉన్నాడు. నువ్వు ఆత్మ స్వరూపునిగా పరిణామం చెందాలి, అదే పరమ సత్యం, వాస్తవం. ఎన్నో సంవత్సరాల, జన్మల ఈ సత్యాన్వేషణ సహజయోగంలో ఆత్మసాక్షాత్కారంతో ముగుస్తుంది. అదే మానవ జన్మ పరమార్థం అని పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి అంటారు.



డాక్టర్ పి. రాకేష్

# పాతకార్డులపై అమాత్యుల్లో భయమెందుకు?

- అనర్హులను తొలగించడంలో మీనమేషాలెందుకు
- అర్హులకే కార్డులు అందాలి..బియ్యం ధరలు పెంచాలి
- అప్పడే దుబారాకు కళ్లెం వేయగలం

**హైదరాబాద్,జనవరి18( వెలుతురు):**

నకిలీ రేషన్ కార్డులను ఎత్తేయడంలోనూ..బియ్యం ధరలు పెంచడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. దుబారా తగ్గించుకుంటే తప్ప అప్పులు కట్టలేని దుస్థితి ఉంది. ఈక్రమంలో ఒక్కో పథకాన్ని సమీక్షించుకుని ముందుకు సాగాల్సి ఉంది. కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చే క్రమంలో పాతవి తొలగించడం లేదని పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. పాతకార్డులు తొలగిస్తే ఎక్కడ తమ ఓటుబ్యాంక్ గల్లంతు అవుతుందో అన్న భయం నేతలను వెన్నాడుతోంది. నిజానికి పాత కార్డుల్లో అనర్హులను తొలగించాల్సిందే. దీనికి ధైర్యంగా ప్రకటన చేయాలి. ఇందులో తప్పులేదు. అలాగే అనర్హులకు కార్డులు ఇచ్చి బియ్యం ఇవ్వడం అన్నది దుబారా కిందకే వస్తుంది. అలాగే 2025లో కూడా ఇంకా రూపాయికే కిలో బియ్యం ఇవ్వాలన్న ఆలోచన కూడా దుర్మార్గమైనదే. ఈ రెంటినీ సమీక్షించకుంటే ఖజానాకు బొక్క పడుతూనే ఉంటుంది. ఇకపోతే చాలామంది అర్హులు కార్డులకోసం గత దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్నారు. ప్రజల సుదీర్ఘ ఎదురుచూపులకు తెరపడనుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత తెలంగాణలో కొత్త రేషన్‌కార్డులు రానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా పౌరసరఫరాలశాఖ అనేక వడపోతల అనంతరం జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి ఏ చిన్న పథకం పొందాలన్నా ముందుగా అడిగేది రేషన్‌కార్డే. పేదలకు గుర్తింపు కార్డుగా మారిన రేషన్ కార్డులను దాదాపు దశాబ్దకాలం పాటు కేసీఆర్ సర్కార్ అందజేయలేదు. ఎప్పుడు అడిగినా ఇదిగో, అదిగో అంటూ కాలం వెళ్లదీసారు. తప్ప...తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్కసారే ఒక్కసారి కూడా




పూర్తిస్థాయిలో పేదలకు రేషన్‌కార్డులు అందలేదు. అన్ని అర్హతలు ఉండి కూడా రేషన్‌కార్డు లేక ఎందరో ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. ఆఖరికి ఆస్పత్రుల్లో చికిత్స పొందడానికి కూడా రేషన్‌కార్డే ప్రమాణికంగా ఉండటంతో పేదప్రజలు రేషన్ కార్డుల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆ పేదల నిరీక్షణ ఫలించింది. కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్ కార్డులను అందజేస్తోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ తీసుకురానున్న ఐదు గ్యారెంటీలు అమలు చేయాలంటే ముందుగా అర్హులను గుర్తించాలి. ఆవిధమైన అర్హుల గుర్తింపు కోసమే ముందుగా రేషన్‌కార్డులను ప్రభుత్వం జారీ చేస్తోంది. ఇటీవలే నిర్వహించిన ఇంటింటి సర్వేతోపాటు... ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా ప్రభుత్వం వివరాలు సేకరించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలు రేషన్ కార్డులకు అర్హమైనవిగా గుర్తించారు. ఈ జాబితాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపించి ఈనెల 20 నుంచి 24 వరకు గ్రామసభలు, బస్తీ సభలు నిర్వహించనున్నారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితా ఖరారు చేయనున్నారు. జిల్లా కలెక్టర్లు ఖరారు చేసిన జాబితా ప్రకారం పౌరసరఫరాల శాఖ కార్డులను మంజూరు చేయనుంది. జనవరి 26వ తేదీ నుంచి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదుగ్యారెంటీలైన ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, ఫీజు రియింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డే ఆధారం. అందుకే రేషన్‌కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. గతంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించగా....ఇప్పుడు మాత్రం ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వే నుంచి వివరాలు సేకరిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కావాలన్నవారి వివరాలు, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయించుకునేవారి వివరాలను వడబోశారు. అన్ని అర్హతలు పరిశీలించిన తర్వాత 6,68,309 కుటుంబాలకు కొత్త కార్డులు అందజేయాలని నిర్ణయించారు. గ్రామసభల అనంతరం కొత్త కార్డులు జారీ చేయనున్నారు. హైదరాబాద్‌లోనే అత్యధికంగా 83 వేల285 మంది అర్హులు ఉండగా...వనపర్తి జిల్లాలో అత్యల్పంగా 6 వేల647 కుటుంబాలు ఉన్నాయి. ప్రస్తుతానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో కూడిన లేఖలనే కార్డులుగా అందజేస్తారు. కొంతకాలం తర్వాత పాతవారికి, కొత్తవారికి కలిపి కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నారు. అయితే ఎప్పటికైనా అర్హులను గుర్తించడం ముఖ్యం. అర్హులకే బియ్యం లేదా ఇతర పథకాలు అందాలి. అలాగే బియ్యం ధరలను కనీసం పది రూపాయలైనా చేయాల్సిందే.

## తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ వాల్ పోస్టర్ ని ఆవిష్కరించిన వేం నరేందర్ రెడ్డి...



**కూకట్ పల్లి జనవరి 18 వెలుతురు:**
కేపీహెచ్బీ కల్చర్, వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ వాల్ పోస్టర్ ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా రంగం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా శేరి సతీష్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి సంజీవరావు, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పి నాగిరెడ్డి , బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్ , కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, నరసింహ, కొండల్ రెడ్డి, రేష్మ, కుమ్ము బాబూ, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఔన్నత్యాన్ని చాటిన ఎన్టీఆర్..

### - మాధవరం రంగారావు...



**కూకట్ పల్లి జనవరి 18 వెలుతురు:**
తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. శనివారం 29 వ వర్ధంతి సందర్భంగా వివేకానంద నగర్ చౌరస్తాలో లోగల ఎన్టీఆర్ విగ్రహానికి గొట్టి ముక్కుల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు లతో కలిసి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ప్రపంచంలో తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మహానీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు, యువతకి రాజకీయంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి అని పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి అనేక సంస్కరణలు పేద ప్రజలకు తీసుకువచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేముల ఆంజనేయులు, యశ్వంత్, రవీందర్రావు, శ్రీనివాస్ సాగర్, రామారావు, వాసు, జై, శ్రీనివాస్, సంతోష్, శ్రీరామ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కి సభ్యత్వ రుసుము 3 లక్షల ను అందించిన మెట్ సిపిఐ నేతలు



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, జనవరి 18:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండల సిపిఐ సభ్యత్వ రుసుము 3. లక్షల రూపాయలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావుకు శని వారం నాడు సిపిఐ రాష్ట్ర నాయకులు అందించారు, సిపిఐ పార్టీ సభ్యత రుసుమును సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కు మూడు లక్షల రూపాయల సభ్యత రుసుములను అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు సీపీఐ పార్టీ సభ్యులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం గారి తండ్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 18**



మండలం కక్కిరేణి గ్రామంలో మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం తండ్రి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరగగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగింది. ఆయన వెంట టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. గ్రామ మాజీ సర్పంచ్ పిట్టె కృష్ణారెడ్డి. ఉప సర్పంచ్ ముప్పిడి దయాకర్. నాయకులు కన్నెబోయిన వెంకటేశం, వంగాల యాదయ్య, కన్నెబోయిన మల్లేశం, బాసాని స్వామి, బుర్ర శంకర్, కన్నబోయిన వెంకటేశం, తిరుగుడు పరుశరాములు, బెక్కంటి లింగస్వామి, బాసాని సత్యనారాయణ, నడిగోటి వెంకన్న, సోమనబోయిన రామచంద్రం తదితరులు పాల్గొనడం జరిగింది.

# బడుగు, బలహీన వర్గాల సేవకు తపించిన ఎన్టీఆర్...

### - పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ..

**కూకట్ పల్లి జనవరి 18 వెలుతురు:**
బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేసేందుకు ఎన్టీఆర్ నిరంతరం తపించేవారని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశారని అన్నారు. అదే విధంగా విద్య, ఆరోగ్యం, ఉచిత బియ్యం వంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజల



సంక్షేమానికి అభివృద్ధికి ఎంతో మేలు చేశారని గాంధీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవినేని ప్రసాద్, రామకృష్ణ వెల్ఫేర్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు సంజీవరెడ్డి, చంద్రకాంత్ రావు, మేక శివరాం ప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీధర్ రావు, కుమార్, సాయి కృష్ణ, రామ్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, లింగం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిబాబా సేవ ప్రచార ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



**కూకట్ పల్లి జనవరి 18 వెలుతురు:**
శ్రీ సాయిబాబా సేవ ప్రచార ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్ ని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా జీవిత నడవడిలో బోధనలలో రెండు మతాలను అవలంబించి సహాయోగము కుదర్చడానికి ప్రయత్నించారనీ అన్నారు.
సాయిబాబా మసీదులో నివసించారు గుడిలో సమాధి అయ్యారు రెండు మతాల పద్ధతులను తన బోధనలో అవలంబించారు ఈయన రెండు సాంప్రదాయాల యొక్క పదాలను చిత్రాలను ఉపయోగించారు ఇతని వాక్యాలలో ముఖ్యమైనది శ్రద్ధ సబూరి ప్రధానంగా హిందూ సాంప్రదాయానికి చెందిన భక్తులు సాయిబాబాను శివుని దత్తాత్రేయని అవతారం అయినా సద్గురువుగా భావిస్తారు సాయిబాబా బోధనలో ప్రేమ కరుణ దానం సంతృప్తి శాంతి దైవారాధన గురు పూజ ముఖ్యమైనవి అద్వైతం భక్తి మార్గం ఇస్లాం సాంప్రదాయాలు సాయిబాబా బోధనలోను జీవనంలోనూ మిళితమై ఉన్నాయి దేశవ్యాప్తంగా సాయిబాబాను దైవ స్వరూపునిగా గుర్తించి ఆరాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిబాబా సేవ ప్రచార మందిరం వ్యవస్థాపకుడు వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు 'ఎన్టీ రామారావు'



- **తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్**

**వెలుతురు, సిటీ కల్చరల్ 18, జనవరి:**
ఎన్టీ రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉం టారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్ అన్నారు. టీడీపీ అధినేత, మాజీ సీఎం ఎన్టీ ఆర్ 29వ వర్ధంతి వేడుకలు శనివారం బాగ్ అంబర్ పేటలోని రెడ్ బిల్డింగ్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి దశరథ్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం అన్నా రు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలిపేందుకు.. గెలిపించేందుకు ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశార నీ..ఆయన అడుగు జాడల్లోనే మే ముకూడా నడుస్తామని ఆయన పే ర్కొన్నారు. ఎంత మంది నాయకు లు వచ్చినా, ఎన్ని సంక్షేమ పథకా లు ప్రవేశపెట్టిన అవ న్నీ ఎన్టీఆర్ స్ఫూర్తితో వచ్చినమేనని వ్యాఖ్యా నించారు. లంచగొండితనం ఇష్టం లేక ప్రభుత్వోద్యోగానికి రాజీనామా చేశారనీ..సిని మాల్లో ఎదురులేకుండా సాగిన ఆయన రాజకీయాల్లో నూ అంతే స్థాయిలో వెలుగొందారని, పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన గొప్ప వ్యక్తి అని ఆయనకు ఆయనే సాటి అని దశరథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పా ర్టీ నాయకులు బాను ప్రకాష్, కేవైసీ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి ఆశ్రమానికి తరలింపు

### - చొరవచూపిన అధికారులు, జర్నలిస్ట్..



**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 19:**
గత కొన్ని నెలలుగా మతిస్థిమితం లేని వ్యక్తి సూర్యాపేట పట్టణంలోని శాంతి నగర్ రిలయన్స్ (జియో) బంక్ పక్కన ఉన్న చెట్లను నివాసంగా ఏర్పాటు చేసుకొని ఉంటున్నాడు. సూర్యాపేట సివిల్ సప్లై డీటి నాగలక్ష్మి చొరవతో, ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శిగ సురేష్ గౌడ్, చివ్వెంల ఎస్.ఐ మహేష్ సహకారంతో శనివారం ఉదయం రోడ్డువెంట దీనస్థితిలో ఉన్న ఆ వ్యక్తికి జుట్టు కత్తిరించి, స్థానం చేయించి, కొత్త బట్టలు తొడిగించి అతన్ని చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాథ ఆశ్రమానికి పంపించారు. గత కొన్ని నెలలుగా మతిస్థిమితం లేని వ్యక్తి (వరిబీజంతో బాధపడుతున్న) ఎటు కదల్లేని పరిస్థితిలో ఉండి చెట్టు కింద నివసిస్తూ ఉన్నాడు.
సూర్యాపేట నుండి కోదాడ వైపు వెళ్లే వాహనదారులు అతని పరిస్థితి చూసి ఆహారం అందించేవారు. అతన్ని ఆశ్రమానికి తీసుకెళ్లడానికి సహకారం అందించిన చివ్వెంల పి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ కె. సుధీర్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, దురాజ్ పల్లి ఆటోయూనియన్ సభ్యులు అధ్యక్షుడు షేక్.నాగుల్ పాష, తన్నీరు వెంకట్, నల్లబోతుల బాలరాజు, షేక్.షబ్బీర్, షేక్ ఫిరోజ్, ఎస్ కె .నజీర్, వినోద్ లను పలువురు అభినందించారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ

**సంస్థాన్ నారాయణపురం మండలం**
**వెలుతురు జనవరి 18:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ సెక్రటరీ , ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి శ్రీ భీంసింగ్ కళాశాలను సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థుల తో మాట్లాడుతూ ఒక ప్రణాళిక తో పాఠ్యంశాలను చదివి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, విద్యార్థులు పరీక్షలు అంటే భయంతో కాకుండా ఇష్టంతో చదవాలి అప్పుడే ఉత్తమం ఫలితాలు వస్తాయి.చదువుతోనే ఉత్తమ భవిష్యత్తు తీర్చిదిద్దుకోగలరు అని సూచనలు చేశారు. అదేవిదంగా ప్రిన్సిపాల్ మాతేశ్వరి మేడం, లైబ్రరియన్ మంగ్య నాయక్ అధ్యాపకులు తో సమావేశం జరిపి విద్యార్థులకు మానసిక సమస్యలు లేకుండా తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం శ్రీ భీంసింగ్ ని శాలువాతో కళాశాల ప్రిన్సిపాల్, లైబ్రరియన్, అధ్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉప్పల ముత్యాలు, మాదవి, రమేష్, లింగయ్య, భాస్కర్, లక్ష్మి నర్సింహా, కౌసర్ మేడం, శేఖర్, నర్సింహా రావు, శ్రవణ్, శారద మరియు మహేశ్వరి, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 29 వర్ధంతి

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ
- తెలుగు యువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్

రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 18 మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గ శ్రీ కీర్తి శేషులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నివాళులు అర్పించి రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహా పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలని, తెలుగు దేశం పార్టీని స్థాపించి స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అఖండ మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించిన యుగపురుషుడు మహానుభావుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాలను ప్రజలకు దగ్గర చేసి



ఎంతోమంది నాయకులను తయారు చేసి ప్రజలకు విశిష్ట సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసిన మహాను భావుడని.... మహిళలకు ఆస్తిలో సమాన హక్కును ఆ రోజుల్లోనే పెట్టిన గొప్ప వ్యక్తి అని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు కి భారతరత్న ప్రధానం చేయాలని డిమాండ్ డిమాండ్ చేస్తూ... అన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రామన్నపేట మండల తెలుగు యువత అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, TNSF రాష్ట్ర మాజీ కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్, రామన్నపేట మండలం ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, రామన్నపేట పట్టణ శాఖ అధ్యక్షులు దిండిగల రాములు, చేనేత నాయకులు గోశిక చక్రపాణి, రామన్నపేట బీసీ సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం, బోగారం మాజీ సర్పంచ్ రాపోలు బలరాములు, నాయకులు కురుమ మహేందర్, సాయిని శేఖర్, గంజి వీరయ్య, గాదే జాని, నరసింహ, గాదె యాదయ్య, ఉప్పల సత్యనారాయణ, వడ్లకొండ సత్తయ్య, వడ్లకొండ నరసింహ, ఐలయ్య, దొంత యాదగిరి, సత్యనారాయణ, నరసింహ, అనంత చారి, రాములు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలు శారీరక మానసిక దృఢత్వాన్ని ఇస్తాయి

- క్రీడా పోటీల బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోల్ రెడ్డి
- యువత ఏదో ఒక క్రీడను అలవర్చుకోవాలన్నారు
- క్రీడ స్థలాన్ని ఏర్పాటు చేస్తానని హామీ

సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 18:

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో ఎస్.ఎన్.పి.ఎల్- సీజన్ 4 క్రికెట్ పోటీలాల్లో విజేతలకు బహుమతులు ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు








ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. సీజన్ 4 ప్రథమ విజేతలుగా నిలిచిన పుట్టపాక లయన్స్ కి షీల్డ్ తో పాటు 30వేల నగదును అందజేశారు. రన్నర్ గా నిలిచిన సంస్థాన్ నారాయణపురం పోలీస్ టీంకి షీల్డ్ తో పాటు 20 వేలు అందజేశారు. అదేవిధంగా సీజన్ మ్యన్ ఆఫ్ ది సీరీస్ గా బి.జె.ఆర్ సంస్థాన్ నారాయణపురం క్రీడాకారుడు ఏం.డి ఆరీఫ్ కి నగదు అందజేశారు. అండర్ 16 విజేతలు పుట్టపాక జూనియర్స్ ప్రథమ విజేతలు, గుడిమల్కాపురం జూనియర్స్ ద్వితీయ విజేయతలులగా నిలిచారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వాహకులు నాగరాజు టీమ్ ను అభినందించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉన్నది. యువత మద్యం గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. యువత ఫిట్నెస్ కి ప్రాధాన్యత ఇవ్వాలి. యువత రోజు ఆరోగ్య కరమైన జీవనం కోసం వాకింగ్, వ్యాయామం చేయాలి. యువత ఏదో ఒక్క క్రీడను అలవరుచుకోవాలి అన్నారు. క్రీడలు అనేవి శారీరక మానసిక దృఢత్వాన్ని అందిస్తాయి. క్రీడాలను ప్రోత్సహించడం కోసం నా వత్తుగా మండల కేంద్రంలో క్రీడా స్థలాన్ని సమకూరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టోర్నీ స్పాన్సర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు జక్కలి ఐలయ్య, మందుగుల బాలకృష్ణ, ఉమా ప్రేమ్ చంద్ రెడ్డి, వాంకుడోత్ బుజ్జి నాయక్, వీరమాల్ల భాను వెంకటేష్, శ్రీను నాయక్, కోన్ రెడ్డి నరసింహ, సతీష్, చంద్రారెడ్డి టోర్నీ నిర్వాహకులు శ్రీకాంత్, నవీన్, ఆనంద్, నారాయణ, కిషోర్, నారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్రెషన్లలో అత్యుత్సాహం చూపిస్తున్న డిఈఓ

*చేల్లం పాండురంగారావు*
*పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్*

**చింతపల్లి వెలుతురు జనవరి 18:**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేసిన విషయం తెలిసినదే రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే ప్రాథమిక పాఠశాలలో 25 నుండి 30 మందికి ఒక టీచర్ ఉండాలి జిల్లా పరిషత్ పాఠశాలలో 40 మందికి ఒక టీచర్ ఉండాలి అయినా ఇలా చూసుకుంటే ఉపాధ్యాయులు ఎక్కువగానే ఉన్నారు కానీ రాజకీయ నాయకుల అండదండతో డిఇఓ పూర్తి సహకారంతో సపోర్టుతో ఉపాధ్యాయులు డిప్రెషన్ల పేరుతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఉన్నప్పటికీ ఇతర పాఠశాలలకు వారికి రవాణా సౌకర్యార్థం అనుకూలమైన ప్రదేశాలకు డిప్రెషన్ గా వెళ్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల జీవితాలతో కొంతమంది ఉపాధ్యాయులు చెలగాటమాడుతున్నారు జిల్లాలోని అన్ని పాఠశాలలో సరియైన విద్యా విధానాన్ని



అమలు చేస్తూ అన్ని మౌలిక వసతులపైన పరిశీలన చేస్తూ నాణ్యమైన విద్య విద్యార్థులకు అందే విధంగా కృషి చేయవలసిన డిఇఓ ఎలాంటి ఆర్డర్ లేకుండా నోటి మాటతో ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్డర్ లేకున్నా తన నోటి మాటతో డిప్రెషన్ లను ఇస్తూ విద్యార్థుల జీవితాలలో చీకటిని నింపుతున్నాడు రాజ్యంలో ప్రజలు రాజును వరాలు అడిగితే ఇస్తిప్పు అన్నట్టు డిప్రెషన్లో వరాలు కురిపిస్తూ విద్యాభివృద్ధి కుంటుబాటుకు దోహదపడుతున్న డీఈవో పైన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం డీఈఓ నిర్వాకంపై అనేక పత్రికలలో పలు రకాలుగా ఆర్టికల్ రూపంలో వార్తలు వస్తున్న పై అధికారులు నిమ్మకు ఉండడంలో ఆంతర్యమైనది అర్థం కాకుండా ఉన్నది కాబట్టి విద్యార్థుల భవిష్యత్ బాగుండాలంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం జరగాలంటే చింతపల్లి మండలంలో జరిగిన అక్రమ డిప్రెషన్లను తక్షణమే రద్దు చేస్తూ అక్రమ డిప్రెషన్లకు అన్ని తానై వ్యవహరిస్తున్న డీఈఓపై తక్షణమే చర్యలు తీసుకోకుంటే ఇట్టి విషయంపై విద్యార్థులతో కలిసి తీవ్రస్థాయిలో ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని ఆయన అన్నారు



## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ సతీమణి రోజా కన్నుమూత

**వెలుతురు, యాదాద్రి భువనగిరి, జనవరి 18:**

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి రోజా శని వారం నాడు అనారోగ్యంతో మృతి చెందారు, కాగా అనారోగ్యంతో మృతి చెందిన రోజా కు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు, ప్రమోద్ కుమార్ అనేక సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కోసం కృషి చేస్తున్నారు,

# ఎమ్మెల్యేకు జన్మదిన వేడుకలు తెలిపిన పవన్ నాయక్



**వెలుతురు చారకొండ 18, జనవరి:**

కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు కల్వకుర్తి పట్ట ణంలోని క్యాంపు కార్యాలయ ఆవ రణలో శనివారం ఘనంగా నిర్వ హించారు. పార్టీ నాయకులు, అభి మానులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. కేక్ తినిపించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా పలు ఆసుపత్రుల ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిం చారు. పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు కలిసి రక్తదాన శిబి రం నిర్వహించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చారకొండ మండ లం, నెమలిగుట్టతాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ నాయక్, రాత్లావత్ ప్రకాష్ లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పట్టు శాలువాతో సన్మా నించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల కోసం శంకుస్థాపన




**చింతపల్లి వెలుతురు జనవరి 18:**

ప్రజా సంక్షేమ పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మాజీ సర్పంచ్ ఆంగిరేకుల గోవర్ధన్ లు అన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని( మాల్ ) గొడకొండ్ల గ్రామాల్లోని ఒకటవ వార్డులో 5 లక్షల వ్యాయమంతో సీసీ రోడ్డు నిర్మాణ పనుల కోసం నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలనే ధేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాస భాస్కర్ మద్దెల కృష్ణ గౌడ్, ఆంగిరేకుల శ్రీకాంత్, పాలకూరల్ల కృష్ణ, మహేష్ వీరమల్ల శ్రీను, ముడి గా మల్లేష్ యాదవ్, తలారి శ్రీను, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**చింతపల్లి వెలుతురు జనవరి 18:**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు జాతి ముద్దుబిడ్డ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా చేసిన సేవలు చిరస్మరణీయమని తెలుగు యువత రాష్ట్ర నాయకులు డాక్టర్ పొట్ట బత్తుల విజయకుమార్, తెదేపా సీనియర్ నాయకులు ఉప్పల రమేష్ లు అన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని( మాల్ ) వెంకటేశ్వర్ నగర్ గొడకొండ్ల లో ని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా చింతపల్లి మండల టిడిపి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు ఉమ్మడి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు అరటి పండ్లు బ్రెడ్డు ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, సిద్ధగోని నరసింహ గౌడ్, దోటి సంతోష్, రామకృష్ణ, యాదయ్య చారి, అబ్బయ్య గౌడ్, వెంకటయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముడా కుంభకోణం కేసు

- సిద్ధరమాయ్య ఆస్తులకు ఇడి అటాచ్

**న్యూఢిల్లీ, జనవరి18( వెలుతురు):**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ఈడి దాడికి దిగింది. సిద్ధరామయ్య, ఇతరులకు చెందిన దాదాపు రూ.300 కోట్ల విలువైన 140 యూనిట్లకు పైగా స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఈడి తెలిపింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కేటాయింపుల్లో జరిగిన అవతవకలపై మనీలాండరింగ్ విచారణలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి ఈడి దాడికి దిగడం గమనార్హం. స్వాధీనం చేసుకున్న ఆస్తులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లుగా పనిచేస్తున్న వివధ వ్యక్తుల పేరిట రిజిస్టర్ అయినట్లు ఈడి ఓ ప్రకటనలో తెలిపింది.

# వెటర్నటీ మెడికల్ హాల్ సమస్యలను పరిష్కరించాలి

- కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 18:**

హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోని మల్కోటి పార్క్ లో ఏర్పాటు చేసిన వెటర్నిటీ మెడికల్ హాల్ సంబంధించి ఇబ్బందులను ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ గారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు అక్కడ మెల్కోటి పార్క్ లో పార్కింగ్ స్థానంలో ఉన్న షట్టర్లో వెటర్నరీ మెడికల్ ఏర్పాటు చేస్తే సీనియర్ సిటిజరిన్సు వాకింగ్ కి వచ్చిన వాళ్లకి ప్లస్ చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులకు ఇబ్బంది కలుగుతుందని వారికి తెలువదించడం జరిగింది. దీనికి సంబంధించి శాసనసభ్యులు దానం నాగేందర్ సోమవారం వరకు ఈ సమస్యని అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ మెల్కోటి వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూషణ్ రావు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ రేషన్ కార్డు

- గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వెలుతురు జనవరి 18:**



అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించినా వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామా సభల్లో వార్డు సభల్లో వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.

# విజయ డైరీ పాల సేకరణ పెండింగ్ బిల్లులను ఇప్పించిన ఎమ్మెల్యే



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 18 :**

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని విజయ డైరీ పాలసేకరణ కేంద్రం సభ్యులు గత కొన్ని నెలలుగా వారికి పెండింగ్ బిల్లులను రాకపోగా ఇట్టి విషయాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విజయ డైరీ కేంద్రం సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వారు ఇట్టి విషయాన్ని విజయ డైరీ చైర్మన్ అనిత రెడ్డి మరియు ఎండి దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ బిల్లులను ఇప్పించడం జరిగింది కావున నారాయణఖేడ్ నియోజకవర్గం లోని విజయ డైరీ కేంద్రం సభ్యులు ఎమ్మెల్యే గారికి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జీవన్ సెట్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సర్వీసులను పెంచి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించండి

- డయల్ యువర్ డీఎంలో అప్పం శ్రావణ్ కుమార్ వినతి

**జహీరాబాద్ వెలుతురు జనవరి 18:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డిపోలో బస్సు సర్వీసులు పెంచి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని జహీరాబాద్ పట్టణ బీజేపీ నాయకుడు అప్పం శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం ఆర్టీసీ జహీరాబాద్ డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ డీఎం కారక్రమంలో ఈ మేరకు వినతి చేశారు. సర్వీసులు తక్కువ ఉన్న కారణంగా బస్సుల్లో రద్దీతో ఇబ్బందిగా ప్రయాణించే పరిస్థితి నెలకొందని అన్నారు. అంతేకాకుండా బస్ స్టాప్ పరిసరాల్లో చోరీ కేసులు కూడా ఇటీవల పెరిగాయని, వాటిని కట్టడి చేసేందుకు నిఘాను పెంచాలని ఆర్టీసీ డీఎంకు విన్నవించారు. అందుకు సానుకూలంగా స్పందించిన అధికారి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్సుల సంఖ్య పెరిగేలా చూస్తామన్నారు. సిబ్బంది కొరత కూడా ఉందని దానిని కూడా పరిష్కరిస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పారన్నారు. ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను తగిన విధంగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు.



# త్వరలో హౌసింగ్ పాలసీ తీసుకొస్తాం

- మధ్య తరగతి ప్రజలకు గృహ నిర్మాణం
- మంత్రి పొంగులేటి తో హిమాచల్ ప్రదేశ్ హౌసింగ్ శాఖ మంత్రి రాజేష్ ధర్మాని భేటి

**హైద్రాబాద్ వెలుతురు జనవరి 18:**



రాష్ట్రంలో కొత్తగా తెలంగాణ అఫర్డబుల్ హౌసింగ్ పాలసీని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో మధ్య తరగతి ప్రజానీకం కోసం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నామని, కనీసం వంద ఎకరాలలో ఈ టౌన్ షిప్ లను నిర్మించి మధ్య తరగతి ప్రజానీకానికి అందుబాటులోకి తేవాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారితో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ , టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి శ్రీ ఎస్ . హెచ్. రాజేష్ ధర్మాని సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న గృహనిర్మాణ పథకాల గురించి మంత్రిగారిని అడిగి తెలుసుకున్నారు. గృహనిర్మాణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. హౌసింగ్ నియమ నిబంధనల మేరకు, అందుబాటులో వున్న బోర్డు స్థలాలలో కొత్తగా గృహనిర్మాణానికి సంబంధించిన స్కీములను అమలు చేయాలని ఆలోచన చేస్తున్నాం. ప్రవేట్, ప్రభుత్వరంగ భాగస్వామ్యంతో అఫర్డబుల్ గృహ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నాం. హౌసింగ్ బోర్డు కు సంబంధించిన భూముల పరిరక్షణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు వివిధ కోర్టులలో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర పునర్వ్యవస్తీకరణ చట్టం 2014 ననుసరించి ఆస్తుల మరియు అప్పులుపరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు శాశ్వత గృహాలు నిర్మించాలన్న సంకల్పంతో వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే మొదటి దశలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చింది. వీలైనంత త్వరలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నాం. లబ్ధిదారులే స్వయంగా ఇళ్లు నిర్మించుకునే సౌలభ్యం కల్పించాం. 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యం కలిగిఉంటాయి. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని వివరించారు. హైదరబాద్ నగరం వేగంగా విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతుందని, హైదరబాద్, సికిందరాబాద్, సైబరాబాద్ మూడు సిటీలు ఉండగా ఫోర్త్ సిటిగా 15 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని మంత్రి గారు తెలియచేసారు.

# హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- మంత్రి పొన్నం

- నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం
- నియోజకవర్గంలో రోడ్ల ,డ్రైనేజీ ల అభివృద్ధి
- 12.83 కోట్లతో కొహెడ ,చిగురు మామిడి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపనలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 18:**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని 12.83 కోట్లతో కొహెడ , చిగురు మామిడి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం శంఖు స్థాపన చేశారు. ఇందులో కొహెడ 4.35 కోట్లు ,చిగురు మామిడి మండలంలో 8.48 కోట్లతో ఏర్పాటు చేయనున్న అభివృద్ధి పనులకు శంఖు స్థాపనలు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని చంచల్ చెరువు పల్లి నుండి వెంకటేశ్వర్ల పల్లి వరకు 1.20 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీరాముల పల్లి లో 12 లక్షల రూపాయలతో అంగన్ వాడి -2 భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోహెడ మండల కేంద్రంలో ఓపెన్ జిమ్మును ప్రారంభించారు .ఓపెన్ జిమ్ లో పలు ఎక్సర్ సైజ్ లు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అంగన్ వాడి -2 వద్ద అంగన్ వాడి & ప్రి ప్రైమరీ స్కూల్ పిల్లలకు యూనిఫార్మ్ పంపిణీ చేశారు.పిల్లలతో రైమ్స్ పాడించి ఉత్సాహాన్ని నింపారు. కొహెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి మరియు నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ సహకారంతో కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కొహెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని మరియు లాకర్ & గోదాంను ప్రారంభించారు.కొహెడ మండలం తంగలపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం & ఓపెన్ జిమ్ లను ప్రారంభించారు. నారాయణ పూర్ గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంఖు స్థాపన చేశారు.కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో 8.48 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు. నవాబ్ పేట లో 20 లక్షల రూపాయల తో అంగన్ వాడీ భవన నిర్మాణానికి & సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.చిగురు మామిడి మండలం కొండాపూర్ గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్లు & మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో సుందరగిరి నుండి వయ బంజేరుపల్లి మీదుగా చిగురు మామిడి ఎక్స్ రోడ్డు వరకు 222.00 లక్షలతో బీటీ రోడ్డు & 35 లక్షలతో సీసీ రోడ్లు & డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు శంఖు స్థాపన చేశారు. చిగురు మామిడి మండల కేంద్రంలో చిగురుమామిడి నుండి పీచుపల్లి వరకు 2.97 కోట్ల తో బీటి రోడ్డు నిర్మాణానికి & 45 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణము డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన & చిగురు మామిడి బైపాస్ రోడ్డు నుండి రేకొండ వరకు 1.97 కోట్లతో బీటి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.చిగురు మామిడి మండలం రామంచ లో 12 లక్షల రూపాయలతో అంగన్ వాడి భవనానికి శంఖు స్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందించుతామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రం నుండి గ్రామాలకు రోడ్ల అభివృద్ధి చేస్తున్నామని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. మహిళలు న్యాక్ , సెట్విన్ ద్వారా శిక్షణ పొందిన ఆర్థిక వృద్ధి సాధించాలని తెలిపారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తమని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. జనవరి 26 నుండి రైతు భరోసా 12 వేలు ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద భూమిలేని ఉపాధి హామీ కూలీలకు 12 వేలు , కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్,కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,ఆర్డీవోలు రామ్మూర్తి , మహేష్ , హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మందా ధర్మయ్య , ఇతర అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి విశేషణ స్పందన



## డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ వెల్లడి...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 18:**

జహీరాబాద్ డిపోలో శనివారం నాడు నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి విశేషణ స్పందన లభించినదని స్థానిక డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. జహీరాబాద్ నుండి హైదరాబాద్ కు ప్రయాణికుల సంఖ్యను బట్టి బస్సులు పెంచాలని అప్పం శ్రావణ్ కుమార్ కోరగా, మొగడం పల్లి వద్ద బస్సులు ఆపడం లేదని జంసెద్ అహ్మద్ అనే ప్రయాణికుడు ఫిర్యాదు చేశారని తెలిపారు. అదేవిదంగా జాడీ మల్కాపూర్ కు చెందిన నర్సింహారెడ్డి జడిమల్కాపూర్ నుండి బస్సు యొక్క సమయ వేళలు మార్చాలని కోరారు . మామిడిపల్లి ఇందూర్ కు చెందిన బోయిన ఈశ్వర్ ఇందూరు నుండి జహీరాబాద్ కు ప్రతిరోజు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు . బూడిదిపాడు కు చెందిన హనుమంతు బూడిదిపాడు కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. జహీరాబాద్ కు చెందిన మఠం చంద్రశేఖర్ జహీరాబాద్ పట్టణంలో బస్సులు రోడ్లపై కాకుండా రోడ్డు ప్రక్కకు తీసుకొని ప్రయాణికులను దింపవలెనని కోరినారు. పలువురు అడిగిన ప్రశ్నలకు మరియు ఫిర్యాదులను స్వీకరించి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి పై సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది.

## 5 నెలల నుంచి గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించని ప్రభుత్వం

- వెంటనే పెండింగ్ జీతాలు ఇవ్వాలి...
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 18:**
గ్రామాలలో పారిశుధ్య పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులను ప్రభుత్వం పట్టించుకోక పోవడం సరైనది కాదని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. ఈరోజు న్యాల్కల్ మండల గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని ఐదు నెలల వరకు జీతాలు రాకుంటే కార్మికులు బతికేది ఎట్లాగో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ విడుదల చేసి వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అరకొరగా విడుదలవుతున్న నిధులను కూడా పంచాయితీ అధికారులు ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు తప్ప వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. వెంటనే వేతనాలు చెల్లించక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యూనియన్ జిల్లా అధ్యక్షులు సత్యాన్న, మండల అధ్యక్షులు కిష్టన్న, నాయకులు ఆనంద్, రామస్వామి, పోచయ్య తదితరులున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్ చెరు వెలుతురు జనవరి 18:**
గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు కాట శ్రీనివాస్ గౌడ్ గారి నివాసంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## కార్పొరేటర్ పేరిట ఏర్పాటు చేసుకున్న శిలాఫలకాన్ని తొలగించాలని నిరసన...




**కరీంనగర్ వెలుతురు జనవరి 18:**
కరీంనగర్ పట్టణం 41వ డివిజన్ పరిధిలో జెండా గద్దెకు కార్పొరేటర్ బండారి వేణు పేరిట ఏర్పాటు చేసుకున్న శిలాఫలకాన్ని తొలగించాలని శనివారం రోజున బిజెపి నాయకులు బండారి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బండారి ఆంజనేయులు మాట్లాడుతూ ఏళ్లుగా స్థానిక ప్రజల భాగస్వామ్యంతో జెండా గద్దె వద్ద ప్రతి ఏటా పంద్రాగస్టు, జనవరి 26 రోజున కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జెండా గద్దె వద్ద స్మార్ట్ సిటీ వర్క్ లో భాగంగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారన్నారు. అయితే పాత జెండా గద్దెను తొలగించి, సెంట్రల్ లైటింగ్ స్తంభానికి గద్దె ను నిర్మించి , కార్పొరేటర్ వేణు తనపేరిట శిలాఫలకాన్ని ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. కార్పొరేటర్ తన ఒక్కరి పేరిట శిలాఫలకాన్ని ఎందుకు ఏర్పాటు చేసుకున్నారని, ఉన్న జెండా గద్దెను ఎందుకు తొలగించాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. కేవలం కార్పొరేటర్ తన పేరు తో శిలాఫలకం ఏర్పాటు చేసుకోవడానికే నూతన గద్దె నిర్మాణం చేశారని, కార్పొరేటర్ వేణు ఈ విషయంపై స్థానిక డివిజన్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా ప్రభుత్వ సొమ్ముతో నిర్మితమైన సెంట్రల్ లైటింగ్ స్తంభానికి ,గద్దెను నిర్మించి కార్పొరేటర్ వేణు పేరిట ఏర్పాటు చేసుకున్న శిలాఫలకం విషయం పై చర్యలు తీసుకోవాలని లోగడనే జిల్లా కలెక్టర్కు, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన నేటి వరకు ఏలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కార్పొరేటర్ వేణు పేరిట ఏర్పాటు చేసుకున్న శిలాఫలకాన్ని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

- 25 శాతం రేషన్ కార్డుల జారీ చేసి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ సర్కార్...
- అర్హులకు మొండిచేయి చూపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం..

**కరీంనగర్ వెలుతురు జనవరి 18:**
బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న అల్పాదాయ వర్గాల వారికి అరకొరగా కేవలం 25 శాతం మందికి మాత్రమే రేషన్ కార్డులు జారీ చేసి చేతులు దులుపుకోవడం పట్ల బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో రేషన్ కార్డు దరఖాస్తుదారులు గ్రామ పెద్దలు, మరియు బీజేపీ నాయకులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పంపమని వినతి పత్రం అందచేశారు. రాగంపేట గ్రామంలో 290 మంది దరఖాస్తు చేస్తే 69 మందికి మాత్రం వచ్చాయని చెబుతూ మిగిలినవారికిప్రభుత్వ అధికారులు మొండి చేయి చూపిస్తున్నారని చొప్పదండి మండలములో మూడువేల




మంది రేషన్ కార్డు ల కొరకు దరఖాస్తు చేస్తే 790 మంది తో జాబితా విడుదల చేసిమమ అనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం పదేళ్లుగా రేషన్ కార్డు లు జరీచేయలేదని విమర్శిస్తున్న స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అల్పాదాయ వర్గాలు అందరికీ రేషన్ కార్డులు అందచేస్తారని భావించామని కానీ రేవంత్ రెడ్డి పాలన రేషన్ కార్డు లు ఇవ్వలేని పాలన గా తయారయ్యిందని ఎద్దేవాచేసారు.అత్యంత ధనిక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో 20% కుటుంబాలు రేషన్ కార్డు సమస్యలతో సతమతమవడం రాష్ట్రంలో కొనసాగుతున్న అసమర్థ పాలనకు తార్కాణమని రేషన్ కార్డు లేకపోవడంతో విద్యార్థుల స్కాలర్షిప్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రధాన మంత్రి ఆయుష్మాన్ యోజన లాంటి పథకాలు కూడా వర్తించే పరిస్థితి ఉండదని అన్నారు.కార్యక్రమంలో రేషన్ కార్డు దరఖాస్తుదారులు ఎరుకల తిరుపతి గౌడ్, యాంసాని మల్లేష్ బొమ్మరవేని సంతోష్ సిరవేణి సమత, అలిశెట్టి మల్లేశం దీకొండ అనిల్ కుమార్, పెరం పవన్, రాచకొండ లక్ష్మణ్,దుర్మట్ల శైలజ, నీలం మమత, బొమ్మరవేని రవి,అయితర వేణి స్వప్న, అయితరవేని కనకలక్ష్మి, దయ్యాల మౌనిక, కత్తెర్ల రాములు, బోనగిరి నవీను, గొల్లపల్లి మునీందర్, గుండె వెంకటేష్, గసిగంటి రవి, భూత గడ్డల సంతోష్, ఈర్ల నవీన్ పాలనకుల మునిందర్ , సింగసాని సంతోష్, దీకొండ అనుష యమ లక్ష్మణ్, కొత్తపెల్లి కళ్యాణి, కొత్తపెల్లి రజిత , తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఐసీఐసీఐ బ్యాంక్ లోనే రైతు జాదవ్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన

- బ్యాంకు ఉద్యోగుల వేధింపులతో నే ఆత్మ హత్య అంటూ రైతు కుటుంబ సభ్యుల ఆరోపణ
- రైతు కుటుంబానికి న్యాయం చేయాలని రైతు సంఘాల డిమాండ్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 18:**
ఆదిలాబాద్ ఐసీఐసీఐ బ్యాంక్ లోనే శనివారం నాడు బ్యాంకు ఉద్యోగులు తనను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూజాదవ్ దేవరావు అనే రైతు బ్యాంకు లోపలనే ఆత్మహత్య చేసుకున్నా సంఘటన జరిగింది,తీసుకున్న అప్పు తీర్చలేదని బ్యాంక్ ఉద్యోగుల వేధింపులు భరించలేక మనస్తాపానికి గురైన జాదవ్ దేవరావు పురుగుల మందుతాగి బ్యాంకు లోనే ఆత్మహత్య చేసుకున్న రైతు జాదవ్ దేవరావు, కాగా రైతుది ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని రేణిగూడ గ్రామానికి చెందిన రైతు గా గుర్తించారు, అయితే అతను వ్యవసాయం చేస్తూ బ్యాంకు లో తీసుకున్న అప్పు తీర్చడానికి పలు ప్రయత్నాలు చేసిన అప్పు తీర్చే మార్గం లేకపోవడంతో పాటు బ్యాంకు ఉద్యోగుల వేధింపులు అధికం కావడంతో



అతను బ్యాంకులోనే పురుగుల మందు సేవించి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు, ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు, అయితే మృతుడి కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు, ఈ సంఘటన పై విచారణ జరిపిం చాలని పలు రైతు సంఘాల నేతలు కోరుతున్నారు,



## ఆస్తులు, డబ్బు అధికారంతో మానసిక ప్రశాంతత లభించదని అది కేవలం ఆధ్యాత్మిక మార్గం ద్వారానే సాధ్యమవుతుంది

- ఎమ్మెల్యే పాయల్ శంకర్







**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 18:**
శనివారం ఆదిలాబాద్ లోని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. బ్రహ్మకుమారి వ్యవస్థాపకుడు బ్రహ్మ బాబా స్మృతి దినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన వెంట బీజేపి నాయకులు తదితరులున్నారు

## 20 నిముషాల్లో ప్రాణాలతో బయటపడ్డా

*షేక్ హసీనా బయటపడ్డ ఘటనపై ఆడియో విడుదల*

**న్యూఢిల్లీ,జనవరి18( వెలుతురు):** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన ఓ ఆడియో రిలీజైంది. గత ఏడాది ఆగస్టులో ఆమె ప్రాణభయంతో దేశ విడిచి పరారైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఆన్లైన్లో ఆమె ఆడియోను రిలీజ్ చేసింది. తన ప్రాణాలు కాపాడిన అల్లాకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. రాజకీయ ప్రత్యర్థులు తనను చంపేందుకు కుట్ర పన్నినట్లు ఆమె చెప్పింది. సోదరి రెహానాతో కలిసి ఆగస్టు 5వ తేదీన హసీనా ఢిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. కేవలం 20 నుంచి 25 నిమిషాల తేడాలోనే ప్రాణాలను దక్కించుకున్నానని, ఆగస్టు 21న జరిగిన సజీవంగా ప్రాణాలతో బయటపడిన ఫీలింగ్ కలుగుతున్నట్లు ఆమె వీడియోలో తెలిపారు. కోటలిపారాలో బాంబు దాడి, ఆగస్టు 5, 2024 అటాక్ నుంచి అల్లా తనను కాపాడినట్లు ఆమె చెప్పారు. బంగ్లా భాషలో ఆమె ఆడియో ఉన్నది. 2004, ఆగస్టు 21వ తేదీన హసీనాపై గ్రేనేడ్ అటాక్ జరిగింది. అప్పుడు ఆమె గాయాలతో బటయపడ్డారు. ఇంకా దేశానికి ఏదో చేయాలని అల్లా ఆశిస్తున్నారని, అందుకే తాను ప్రాణాలతో ఉన్నట్లు ఆమె తెలిపారు.తాను తీవ్రమైన బాధలో ఉన్నట్లు ఆ ఆడియోలో తెలిపారు. తనకు దేశం లేదని, ఇళ్లు లేదని, అన్నింటినీ తగలబెట్టేశారని ఆమె పేర్కొన్నారు.

## పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుద్ధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పరిశ్రుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకోవాలి. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్ష. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు' అని పవన్ అన్నారు.

https://epaper.velthuru.com
ఆదివారం 19 జనవరి 2025

## స్థానిక ఎన్నికలపై నజర్

● సంక్రాంతి పలకరింపులతో హల్‌చల్



**నిజామాబాద్,జనవరి 18, వెలుతురు:**
బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు రాగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు. ఈనెలలో మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయతీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది. ఈ క్రమంలో జిల్లాలో అప్పుడే స్థానిక హడావిడి మొదలయ్యింది. ముఖ్యంగా పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే వారంతా ఇప్పటి నుంచే గ్రామాల్లో కరచాలనాలు మొదలు పెట్టారు. పలకరింపులు చేస్తున్నారు. బాగున్నావా అని ఆత్మీయంగా చూస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ఇదే సందడి కనిపించింది. వాడు సర్పంంకు పోటీ చేస్తున్నాడనే కామెంట్స్ కూడా బాగానే వినిపించాయి. ఇకపోతే జిల్లాలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. జిల్లా పరిధిలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు బాన్సువాడ సెగ్మెంట్‌లోని కొన్ని మండలాలున్నాయి. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్? బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్ పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీలతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలన్నింటిలోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వాళ్లే అందలమెక్కే చాన్సుందని అంటున్నారు.

## ఐదు నెలల నుంచి జీతాల్లేవ్

**విశాఖపట్టణం, జనవరి 18, వెలుతురు:**
ప్రతిష్ఠాత్మక వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు.. పండగ పూట కూడా పస్తులే ఉంటున్నారు. ఐదు నెలలు గా స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వటం లేదు. దీంతో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. జీతాలు లేకపోతే పండగ ఎలా చేసుకోవాలంటూ.. కార్మికులు ప్రశ్నిస్తున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాం ట్‌లో 9,460 మంది శాశ్వత అధికారులు, ఉద్యోగులు, 12 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల? ఉన్నారు. వీరికి గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వటం లేదు. సెప్టెంబర్‌లో 50 శాతం, అక్టోబర్ 25 శాతం, నవంబర్‌లో 25 శాతం, డిసెంబర్‌లో 35 శాతం మాత్రమే ఇచ్చారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు నాలుగైదు నెలల నుంచి పూర్తిస్థా యి జీతాలు ఇవ్వటం లేదు. హెఆర్ఏ, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, దసరా, దీపావళి బోనస్‌ను పూర్తిగా ఆపేశారు. వేతన సవరణ జరగలేదు.కార్మికులను సాగనంపేందుకు యాజమాన్యం కుట్రకు తెరతీసింది. కార్మికులను సాగనంపేందుకు సిద్ధమైంది. వీఆర్ఎస్ పథకం అమలుకు ఆర్ఐఎన్ఎల్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ నోటిఫికేషన్‌లో 45 ఏళ్ల వయసు, 15 ఏళ్ల సర్వీస్ పూర్తి అయిన వారు వీఆర్ఎస్ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. తద్వారా 2025 మార్చిలోపు వెయ్యి మందిని బయటకు పంపేందుకు యాజమాన్యం సిద్ధమైంది. గత ఐదేళ్ల నుంచి ప్రతి ఏడాది 1000 నుంచి 1,100 మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు. వారిస్థానం లో నియామకాలు జరగటం లేదని సీఐటీయూ నేత కేఎం శ్రీనివాస్ వివరించారు. జీతాల కోత విధింపు, ఉద్యోగులకు జీతాల కోత వంటి చర్యలతో కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.మరోవైపు బలవంతగా వీఆర్ఎస్‌కు పంపిస్తున్నారు. ఇప్పటికి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. పెండింగ్ జీతాలు చెల్లించాలని విశాఖ ఉక్కు కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. జీతాలు లేకపోతే పండగ ఎలా చేసుకోవాలంటూ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఈ దౌర్భాగ్య పరిస్థితికి కేంద్రంలోని ఎన్‌డీఏ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలే కారణమని ఆరోపిస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్–ఆర్ఐఎన్ఎల్)ను ప్రైవేటీకరణ చేసేందుకు మొగ్గు చూపుతోంది. ఇప్పటికే కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడంతో చర్యలకు పూనుకుంటుంది. అందులో భాగంగానే స్టీల్‌ప్లాంట్‌లోని ఒక్కో భాగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణకు సంబం ధించి ప్రకటన వెలువడిన తరువాత ఒక్కొక్క చర్యలు చేపట్టిం దిఇప్పటికే దాదాపు 2,000 మంది ఉద్యోగులను ఛత్తీస్‌గఢ్‌లోని నాగర్‌నర్ స్టీల్‌ప్లాంట్‌కు పంపడానికి సిద్ధపడింది. అలాగే 4,200 మంది స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్‌ను తొలగించేందుకు వారికి ఎంట్రీ, ఎగ్జిట్ పాస్‌లను ఇవ్వకుండా కుట్రలు చేసింది. కార్మికులు పోరాటంతో యాజమాన్యం వెనక్కి తగ్గింది. అలాగే బ్లాస్ ఫర్నేస్‌ను నిలిపివేసింది. ఆక్సిజన్ ప్లాంట్‌ను నిలిపివేసింది. మళ్లీ కార్మికుల ఆందోళనతో వెనక్కి తగ్గింది. ఇలాంటి కుట్రలతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిపై ప్రభావం చూపే విధంగా యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వం చర్యలకు పూనుకున్నాయి.తాజాగా స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఒక యూనిట్‌ను ప్రైవేట్ పరం చేసేందుకు రంగం సిద్ధం అయ్యింది. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఫైర్ స్టేషన్ నడిపే బాధ్యతను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబందించి వైజాగ్ స్టీల్ యాజమాన్యం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ (ఈవోఐ)కు దరఖాస్తులు ఆహ్వానించింది. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఆర్ఎంహెచ్‌పీ, సింటర్ ప్లాంట్, కోక్ ఓవెన్స్, స్టీల్‌మెల్ట్ షాప్, బ్లాస్ట్‌ఫర్నేస్, రోలింగ్ మిల్స్, ఎయిర్ సెపరేషన్ ప్లాంట్, సీఆర్ఎంపీ, థర్మల్ పవర్ ప్లాంట్, ఎల్‌పీజీ స్టోరేజ్ ట్యాంక్‌లు, వాటర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, గ్యాస్ హోల్డర్లు, ఎనర్జీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, స్టీల్‌ప్లాంట్‌లోని ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ తదితర కీలకమైన విభాగాల్లో ఫైర్ స్టేషన్ సేవలు అందిస్తుంది.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కానివ్వబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేశారు. కానీ ఇప్పుడు ఒక్కొక్కటి ప్రైవేట్ పరం అవుతుంటే కనీసం స్పందించడం లేదు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కానీ ఆయన కూడా మౌనం దాల్చడంపై స్టీల్‌ప్లాంట్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎంపీ భరత్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై స్పందించడం లేదు. అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు కోరిన రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి అయిన తరువాత.. స్టీల్‌ప్లాంట్ గురించి కనీసం పట్టించుకోవడం లేదని కార్మికులు విమర్శిస్తున్నారు.

# పనిగంటలు దేశగతిని మారుస్తాయా?



**హైదరాబాద్, జనవరి 18, వెలుతురు:**
ఒకరేమో వారానికి 70 గంటలు పనిచేయమంటారు. మరొకరు ఇంకో అడుగు ముందుకేసి 90 గంటలు పనిచేయమంటారు. దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉన్న ఒకే ఒక్క మంత్రం ఇదేనంటారు. కానీ, వారానికి 48 గంటలు పనిచేస్తూనే ప్రపంచం నివ్వెరపోయే ప్రగతి సాధించామన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. అంతేకాదు, రోజంతా ఆఫీసుల్లోనే ఉండి రోబోల్లా పనిచేస్తూ పోతే దేశం అభివృద్ధి సంగతి దేవుడెరుగు, తలెత్తే మానసిక, ఆరోగ్య సమస్యల సంగతేంటన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు.
ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేస్తే దేశం గొప్ప పురోగతి సాధిస్తుందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో ప్రకటించి దేశవ్యాప్త చర్చకు కారణమయ్యారు. తాజాగా, ఎల్అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ ఒకడుగు ముందుకు వేసి వారానికి 90 గంటలు పనిచేయాలని సెలవిచ్చి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశారు. నిజానికి ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం వారానికి 48 గంటలు మించి పనిచేయకూడదు. ఈ చట్టాలను అనుసరిస్తూనే 75 ఏండ్లలో దేశం అనూహ్య ప్రగతి సాధించింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు కార్పొరేట్ దిగ్గజాలు భారత శ్రామికులను వారానికి 70 నుంచి 90 గంటలు పనిచేయాలని సూచించడం ఎంతమాత్రం హేతుబద్ధంగా, ఆచరణాత్మకంగా కనిపించడం లేదు. సుబ్రహ్మణ్యన్ చెప్తున్న దాని ప్రకారం వారానికి 90 గంటలు పనిచేయడమంటే రోజుకు 12 గంటలకు పైగా శ్రమపడాల్సి ఉంటుంది. నారాయణమూర్తి 70 గంటల ప్రతిపాదనను ఎంతోమంది విమర్శించారు. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ అంతకుమించి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సోషల్ మీడియా ఆయనపై జోక్స్, మీమ్స్‌తో విరుచుకుపడింది. గతంలో ఎలాన్ మస్క్, జాక్ మా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసి విమర్శల పాలయ్యారు.
48 గంటల పని విధానం దేశంలో కొనసాగుతున్నప్పటికీ నగర, పట్టణ ప్రాంతాల్లోని కంపెనీ ఉద్యోగులు తగిన వేతనం పొందకుండానే పరిమితికి మించి పనిచేస్తున్న మాట వాస్తవం. ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ దేశాన్ని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ పనిదినాల అమలు చట్టాలు వర్తించని రీతిలో 88 శాతం మంది భారత ఉద్యోగులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఇండీడ్ అనే గ్లోబల్ సంస్థ సర్వేలో తేలింది. ప్రభుత్వ సెలవు దినాలు, సిక్ లీవ్‌లో ఉన్నప్పుడు కూడా కంపెనీ యాజమాన్యాలు తమతో పనిచేయించుకుంటు న్నాయని 85 శాతం మంది ఉద్యోగులు చెప్పినట్టు సర్వే పేర్కొన్నది. విధులు ముగిశాక యాజమాన్యాలు పంపే సందేశాలకు స్పందించకుంటే ప్రమోషన్లు వంటి ప్రయోజనాలను ఎక్కడ కోల్పోతామోనన్న భయం ఉద్యోగులను వెంటాడుతూ ఉంటుంది. కొన్ని రంగాల్లో ఉద్యోగులు ఇప్పటికే పనికి సంబంధించి కంపెనీ ఆదేశాలు పాటించేందుకు రోజంతా అందుబాటులో ఉంటున్నారు. కొందరు అదనపు జీతభత్యాలు పొందకుండానే నిర్దేశిత పని గంటలకు మించి శ్రమపడుతున్నారు. కానీ, పదిహేను అగ్రశ్రేణి గ్లోబల్ టెక్ కంపెనీల ఉద్యోగులు వారానికి 50 గంటల లోపే పనిచేస్తుండటం గమనార్హం. 'ఓవర్‌టైమ్' కారణంగా అత్యధిక మరణాలు సంభవించే దేశాల్లో ఇండియా ముందు వరుసలో ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త సర్వేలో వెల్లడైంది.
సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడంతో ఎల్అండ్‌టీ స్పందించింది. అసాధారణ ఫలితాలు సాధించేందుకు అసాధారణ ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికి మాత్రమే సుబ్రహ్మణ్యన్ ఆ వ్యాఖ్యలు చేశారని చెప్పుకొచ్చింది. అభివృద్ధి చెందిన దేశంగా ఇండియాను ముందుకు తీసుకెళ్లడానికి మరింత అంకితభావంతో పనిచేయాలనేదే ఎల్ అండ్ టీ లక్ష్యమని, కంపెనీ ఉద్దేశాన్ని, విస్తృత లక్ష్యాలను చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నారాయణమూర్తి వారానికి 70 గంటల పని విధానం ప్రతిపాదనపై ప్రముఖ ఐటీ కంపెనీ జోహో కార్పొరేషన్ సీఈవో శ్రీధర్ వెంబూ తీవ్రంగానే స్పందించారు. 'జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, చైనాలు మితిమీరిన శ్రమతో అభివృద్ధి సాధించాయి. ఇవి తమ ప్రజలను శిక్షించే స్థాయిలో పనిభారం మోపాయి. ఆఫీసుల్లో, ఫ్యాక్టరీల్లో రెక్కలుముక్కలు చేసుకుని జనం పనిచేసిన కారణంగా ఈ దేశాల్లో జనాభా బాగా తగ్గిపోతున్నది. ఫలితంగా అక్కడి ప్రభుత్వాలే ప్రజలను ఇంకా ఎక్కువ పిల్లలను కనండి అని వేడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది' అని విరుచుకుపడ్డారు. ఎక్కువ గంటలు కష్టపడి పనిచేస్తూ అభివృద్ధి సాధించిన దేశాల్లోని ప్రజలు వృద్ధాప్యంలో ఒంటరిగా బతకాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. కంపెనీల రథసారథులు కొద్దిమంది ఎక్కువ గంటలు పనిచేస్తే చాలని, ఉద్యోగులంతా ఒళ్లు హూనం చేసుకుని శ్రమిస్తే వ్యతిరేక ఫలితాలు తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక ప్రగతిలో ఇండియాకు చైనా ఎన్నటికీ ఆదర్శం కాకూడదని వెంబూ చేసిన హెచ్చరిక హేతుబద్ధంగా కనిపిస్తున్నది. మూర్తి, సుబ్రహ్మణ్యన్ చెప్పినట్టు రోజుకు అందరూ సగటున పది గంటలు పనిచేస్తే ఆయుష్షు కూడా తగ్గిపోయే అవకాశం ఉన్నదని చెప్తున్నారు. అధిక పనిగంటల వల్ల మానసిక, శారీరక ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు సామాజిక జీవితం అంటూ ఏమీ మిగలదన్నది అత్యధికుల మాట. భారత శీఘ్ర ఆర్థిక ప్రగతికి ఈ ఇద్దరు దక్షిణాది కార్పొరేట్ దిగ్గజాలు ఒకే తీరున సూచించిన పరిష్కార మార్గాలను పరిశీలిస్తే ఇండియాలో 1970, 80లలో ప్రచారంలో ఉన్న ఒక వింత పుక్కిటి పురాణం పాత తరం వారికి గుర్తుకొస్తున్నది. అప్పట్లో జపాన్ అనేక రంగాల్లో అమెరికా, ఐరోపా దేశాలను తలదన్నే రీతిలో ఆర్థికాభివృద్ధి సాధించడం మొదలైంది. దానికి కారణం జపాన్‌లో కార్మికులకు కంపెనీల యాజమాన్యాలపై అసంతృప్తి, ఆగ్రహం వస్తే పని బంద్ చేసి సమ్మెలకు దిగకుండా ఫ్యాక్టరీల్లో ఎక్కువ గంటలు పని చేసేవారనే ప్రచారం దేశవ్యాప్తంగా నడిచింది.

# టీడీపీ- జనసేన మధ్య విభేదాలు ఉన్నాయా

**విజయవాడ, జనవరి 18, వెలుతురు:**
దేశంలోవన్ నేషన్–వన్ ఎలక్షన్ గురించి చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రా రాజకీయాలు ఊహిం చని టర్న్ తీసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇంకా ఏడాది కూడా కాలేదు. అప్పుడే చీలిక వచ్చే ప్రమాదం ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అందుకు కారణం గతంలో, తాజాగా పరిణామాలపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలేననే చర్చ జరుగుతోంది.

1.ఈనెల 8న తిరుపతిలో తొక్కిసలాట జరిగింది. ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈఘటనపై టీడీపీ చీఫ్, ముఖ్యమంత్రి చంద్రబాబు దూకుడు వైఖరిని ప్రదర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం టోకెన్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని ఆరోపించారు. తొక్కిసలాట జరగడానికి కారణం ఇదేనని వ్యాఖ్యానించారు. కానీ.. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఇందుకువిరుద్ధంగాస్పందించారు.ఈ విషాదా నికి కారణమైన వారు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

2.ఈ ఘటనపై ఆరాతీసిన ప్రభుత్వం.. అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఘటన జరిగినప్పుడు పర్యవేక్షించిన డీఎస్పీ రమణ కుమార్, టీటీడీ శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణశాల డైరెక్టర్ కె.హరనాథ్ రెడ్డి ఇద్దరినీ సస్పెండ్ చేసింది. ఆ తర్వాత కూడా మరికొందరు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఇక్కడితో వివాదం ముగిసిందని అంతా అనుకున్నారు.

3.గతేడాది సెప్టెంబర్‌లో తిరుపతి లడ్డూ వివాదం జరిగింది, ఈ వివాదంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును 'స్వచ్ఛమైన' నెయ్యితో కలపడానికి అనుమతించారని టీడీపీ, జనసేన ఆరోపించాయి. కచ్చితమైన ఆధారాలు లేనప్పటికీ.. పవన్ కళ్యాణ్ కాషాయ వస్త్రాలు ధరించి 11 రోజుల దీక్ష చేశారు. సనాతన ధర్మాన్ని అణగదొక్కడానికి జగన్, నకిలీ లౌకిక శక్తులు కుట్ర పన్నాయని ఆరోపించారు.

4. తాజాగా తన సొంత నియోజకవర్గం పిఠాపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో కళ్యాణ్ మాట్లాడుతూ.. తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే.. దేవాదాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి సహా వేరే ఇతర టీడీపీ నాయకుల నుండి ఇలాంటి డిమాండ్లు రాలేదు.

5.కళ్యాణ్ డిమాండ్ గురించి అడిగినప్పుడు.. టీటీడీ ఛైర్మన్.. క్షమాపణ చెప్పడం వల్ల చనిపోయినవారు తిరిగి రారు. తాము బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాము.. ఎవరో క్షమాపణ కోరారని తాను క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అసలు వివాదం ఇక్కడే మొదలైంది.

6.బీఆర్ నాయుడు క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో.. జనసేన, బీజేపీ, సంఘ్ పరివార్ – టీడీపీ మద్దతుదారుల మధ్య సోషల్ మీడియా యుద్ధం మొదలైంది. ఇది పెద్ద వివాదంగా మారకముందే.. టీడీపీ జాగ్రత్త పడింది. పవన్ డిమాండ్ చేసిన రెండు రోజుల తర్వాత.. బీఆర్ నాయుడు క్షమాపణలు చెప్పారు. ఆయన గతంలో ధిక్కార వైఖరిని ప్రదర్శించినప్పటికీ.. ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు రావడంతో క్షమాపణలు చెప్పారని ప్రచారం జరుగుతోంది.

7.ఈ మొత్తం ఎపిసోడ్‌లో పవన్ కళ్యాణ్ రాజకీయ విజేత అనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనకు సంబంధించి నిందను పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీపై విజయవంతంగా మోపారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

8.పవన్ కళ్యాణ్ ఇలాంటి వ్యూహాన్ని అనుసరించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో మహిళలపై పెరుగుతున్న నేరాలపై స్పందిస్తూ.. డీజీపీ, హోంమంత్రిని విమర్శించారు. బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత హోంమంత్రి తన విధులను సమర్థవంతంగా నిర్వహించలేకపోతే.. తాను హోం మంత్రిత్వ శాఖను చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

9.సానుకూల పరిణామాలను పవన్ తన ఖాతాలో వేసుకుంటూ.. లోపాలను సమర్థవంతంగా టీడీపీ ఖాతాలోకి నెట్టేస్తున్నారనే రాజకీయ అభిప్రాయాయలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో.. సనాతన ధర్మ రక్షకుడిగా పవన్ తనకు తాను ప్రాజెక్ట్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అటు బీజేపీ, ఇటు సంఘ్ పరివార్ పవన్‌కు సపోర్ట్‌గా నిలుస్తున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి.

10.తాజా పరిణామాలతో తెలుగుదేశం పార్టీలో ఆందోళన మొదలైందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో హిందూ ఓట్ల ఏకీకరకణ, పవన్ కళ్యాణ్, బీజేపీ ప్రభావం పెరగడం ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో లోకేష్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఓ ప్రముఖ మీడియాలో 'ఉప ముఖ్యమంత్రి' సాంకేతికంగా రాజ్యాంగబద్ధమైన పదవి కాదని, కళ్యాణ్ మంత్రివర్గంలోని ఇతర మంత్రుల మాదిరిగానే ఉంటారనే కథనం వచ్చింది. దీనిపైనా జనసైనికులు గుర్రుగా ఉన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో జనసేన వర్సెస్ టీడీపీ ఫైట్ జరుగుతుంటే.. జనసేనకు బీజేపీ, సంఘ్ పరివార్ మద్దతు ఇస్తున్నాయి. ఇందుకే కూటమిలో చీలిక వచ్చిందనే ప్రచారం జరుగుతోంది.

## అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో నిందితుడి గుర్తింపు

**హైదరాబాద్, జనవరి 18, వెలుతురు:**
హైదరాబాద్‌లో కాల్పులకు తెగబడ్డ నిందితుడిని మనీశ్‌గా గుర్తించారు. ఇతడు బీహార్ రాష్ట్రానికి చెందిన వాడుగా పోలీసులు తెలిపారు. మనీష్‌తో బీహార్ రాష్ట్రానికి చెందిన మరో నిందితుడు జతకట్టాడు. వారం రోజుల క్రితం నిందితుల చోరీలు మొదలు పెట్టారు. ఛత్తీస్‌గడ్‌లో వారం రోజుల క్రితం ఏటీఎం సిబ్బందిని బెదిరించి రూ. 70 లక్షల రూపాయలు మనీష్ అండ్ కో కాజేశారు. అనంతరం గురువారం (జనవరి 16) బీదర్‌లో ఏటీఎం సెక్యూరిటీ గార్డ్‌ను హత్య చేసి రూ.93 లక్షలు మనీశ్ ఎత్తుకెళ్లాడు. బీదర్ నుంచి హైదరాబాద్ వచ్చిన మనీశ్.. అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు జరిపాడు. ఇప్పటికే మనీశ్‌పై బీహార్ ప్రభుత్వం రివార్డు ప్రకటించింది. గతంలోనూ మనీష్‌పై మర్డర్, దోపిడి కేసులు ఉన్నాయి. గతంలో కేసులు నమోదైనప్పుడు మనీష్ బార్డర్ దాటి నేపాల్ పారిపోయాడు. కేసుల తీవ్రత తగ్గాక ఇండియాకు వచ్చి మళ్లీ దోపిడీలకు పాల్పడుతున్నాడు మనీశ్. మనీశ్‌ను పట్టుకునేందుకు నాలుగు రాష్ట్రాల పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. తెలంగాణ, బీహార్, కర్ణాటక, చత్తీస్‌గడ్‌లో మనీశ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. హైదరాబాద్ అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో పోలీసులు



పురోగతి సాధించారు. అఫ్జల్‌గంజ్ నుంచి ఆటోలో సికింద్రాబాద్ వెళ్లిన నిందితులు అక్కడ బట్టలు, బ్యాగులు కొనుగోలు చేశారు. తిరుమలగిరి వద్ద ఓ నిర్మానుశ్య ప్రదేశంలో బట్టలు, బ్యాగులు మార్చుకున్నారు. తిరుమలగిరిలో బ్యాగులను నిందితులు వదిలేశారు. ట్రాలీ బ్యాగ్‌ను అక్కడే వదిలేసి పారిపోయారు. సుచిత్ర వైపు నిందితులు పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ట్రాలీబ్యాగులను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. దాదాపు పది బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఖచ్చితంగా కేసును చేధిస్తామని పోలీసులు చెబుతున్నారు.

# కౌలు రైతుపై క'రుణ' ఏదీ..?

- రుణాల మంజూరులో ప్రభుత్వ నిర్లక్ష్యం
- అప్పుల పాలవుతున్న అన్నదాతలు



**కాకినాడ జనవరి 18, వెలుతురు:**

'అర్హులైన కౌలు రైతులందరికీ రుణాలు అందించాలి. వడ్డీ వ్యాపారుల చేతిలో వారు చిక్కుకుపోకుండా చర్యలు తీసుకుంటాం' అంటూ పాలకులు పదే పదే హామీలు ఇస్తున్నారు. కానీ ఆ హామీలు అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు.. వైసిపి పాలనలో కౌలు రైతులు రుణాల కోసం పడరాని పాట్లు పడ్డారని, బ్యాంకు నుంచి రుణాలందక, కష్టకాలంలో సాయమందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి నాయకులు చెప్పుకొస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా గత సర్కారు బాటలో తమ పయనం అన్నట్లుగా ఉంది.

కాకినాడ జిల్లాలో ఈ ఏడాది 2.19 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో 2.12 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుంది. 1.50 లక్షల మంది రైతులు ఉండగా వీరిలో లక్ష మందికి పైగా కౌలు రైతులే వాస్తవ సాగుదారులుగా ఉన్నారు. అయితే వ్యవసాయ శాఖ అధికారులు ఈ ఏడాది 68,890 మందికి మాత్రమే కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకుని 59,967 మందికి జారీ చేశారు. జిల్లాలో ప్రధానంగా వరి, చెరకు, పొగాకు, మొక్కజొన్న, అరటి, పామాయిల్ తదితర పంటలు పండిస్తారు. ఇందులో 80 శాతానికి పైగా కౌలు రైతులే ఉన్నారు. ఏటా పంట కోత, నూర్పిడికి వచ్చే నవంబరు, డిసెంబరు నెలల్లో తుపాన్లు, వాయుగుండాల ప్రభావంతో రూ. లక్షల్లో నష్టపోతున్నా ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదు.

అరకొరగానే: వాస్తవానికి ఖరీఫ్ సాగు మొదలైన వెంటనే రుణాలు మంజూరు చేయాల్సి ఉంది. ఇప్పుడు రబీ పంట సాగులో ఉంది.దాదాపుగా అన్ని ప్రాంతాల్లో నాట్లు ప్రక్రియను పూర్తి చేశారు. అయితే బ్యాంకర్లు మాత్రం రుణాలు పూర్తిస్థాయిలో నేటికీ ఇవ్వని పరిస్థితి. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అరకొర ఋణాలే ఇచ్చారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనల ప్రకారం ఎకరాకు రూ.35 నుంచి రూ.38 వేల వరకూ రుణాలు ఇవ్వాలని జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో నిర్ణయించారు. ఈ ఏడాది రూ.275 కోట్లు రుణాల ఇచ్చేందుకు లక్ష్యంగా తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు కేవలం 15,020 మందికి రూ.63.30 కోట్లు మాత్రమే ఋణంగా ఇచ్చారు.

ఇలా కౌలు రైతుల సంఖ్యకు, ఇస్తున్న గుర్తింపు కార్డులకు, వారిలో రుణం ఇచ్చే సంఖ్యకు ఎటువంటి సంబంధం ఉండడం లేదు. పాలకులు మాత్రం కౌలు రైతులపై అమితమైన ప్రేమ చూపిస్తున్నట్లుగా, ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తున్నట్లుగా ప్రకటనలు ఇస్తున్నప్పటికీ వాస్తవ రూపంలో మాత్రం రుణాలు సక్రమంగా ఇవ్వని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో ఏటా ఈ రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. భూ యజమాని అంగీకారం లేనిదే సాగుదారు హక్కు పత్రాలు (సిసిఆర్‌సి) లభించడం లేదు. ఈ కార్డులు లేక, ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేక కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారు. రుణాల కోసం ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది.

# చిరంజీవిపై కమలం గురి...




**విజయవాడ, జనవరి 18, వెలుతురు:**

మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యంపార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసిన తర్వాత ఆ పార్టీ నాయకుడిగా మారారు. కానీ చివరికి రాజకీయాలపై అసంతృప్తితో వైదొలిగారు . తన రాజ్యసభ సభ్యత్వం ఇంకా రెండేళ్లు ఉన్నప్పటికీ ఆయన సభాసమావేశాలకు కూడా హాజరు కాలేదు. తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరమని ప్రకటించారు. సోదరుడు పవన్ కల్యాణ్‌కు మద్దతు పలికారు.అయితే చిరంజీవిపై బీజేపీ ప్రత్యేకమైన ఆసక్తిని చూపిస్తోంది. ప్రత్యేక ప్రాధాన్యత ను ఇచ్చి ఆయనను రాజకీయాల్లోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది.గతంలో పలు మార్లు ప్రధాని మోదీ పాల్గొనే పర్యటనల్లో ఆయనకు అవకాశం కల్పించారు. అదే సమయంలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ .. చిరంజీవితో ప్రత్యేక అనుబంధం కొనసాగిస్తున్నారు. గోవాలో ఓ సారి అవార్డు ప్రకటన సందర్భంగా.. మళ్లీ రాజకీయాల్లోకి వస్తారా అని అనురాగ్ ఠాకూర్ అడిగారు కూడా . అయితే చిరంజీవి మాత్రం నిర్మోహమాటంగా...తాను మళ్లీ ప్రత్యక్షరాజకీయాల్లోకి వచ్చేది లేదని స్పష్టం చేశారు. మధ్యలో వైసీపీ కూడా కూడా ఆయనకు రాజ్యసభ సీటు ఆఫర్ చేసిందని ప్రచారం జరిగింది.దాన్ని చిరంజీవి కూడా ఖండించారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానని చెప్పారు. అయినా బీజేపీ మాత్రం ఆయనను ఆకర్షించడానికి అదే ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీ నివాసంలో జరిగిన సంక్రాంతి సంబరాలకు.. చిరంజీవిని అతిథిగా ఆహ్వానించారు. ప్రత్యేకంగా ఆయననే ఆహ్వానించడం వెనుక ప్రత్యేకమైన సమీకరణాలు లేవని అనుకోలేమని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. ఎందుకంటే బీజేపీ ఎం చేసినా పూర్తి స్థాయిలో రాజకీయ కోణంలోనే చేస్తుంది.ఇటీవల చిరంజీవికి రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ సీటు వస్తుందన్న ప్రచారం జరిగింది. రాష్ట్రపతి కోటాలో ఆయనకు రాజ్యసభ సీటు ఇవ్వడానికి.. రాజకీయ పార్టీల్లో చేరాల్సిన అవసరం లేదు. బీజేపీలో చేరాల్సిన అవసరం లేదు. రాష్ట్రపతి వివిధ రంగాల్లోని నిపుణులను రాజ్యసభకు నామినేట్ చేసే కోటా అది. అయితే కేంద్రం సిఫారసు మేరకే నామినేట్ చేస్తారు. గతంలో కాంగ్రెస్ తరపున రాజ్యసభకు ఎన్నికైనప్పటికీ చిరంజీవిపై బీజేపీ ప్రత్యేక అభిమానం చూపిస్తున్నందున కళాకారుని కోటాలో ఆయనకు చాన్స్ ఇవ్వొచ్చని చెబుతున్నారు. అయితే దీనికి చిరంజీవి అంగీకరిస్తారా లేదా అన్నది కూడా కీలకమే. రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ తీసుకుంటే.. ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నట్లుగా కాదు. బీజేపీకి అనుకూలంగా మాట్లాడాల్సిన పని లేదు.కానీ.. బీజేపీ సానుభూతిపరుడిగానే అందరూ చూస్తారు. పవన్ కల్యాణ్ ఇప్పటికే బీజేపీతో పొత్తులో ఉన్నందున అలా చూడటం పెద్ద విషయం కాదు. ఇప్పటికే ఆయనను బీజేపీకి దగ్గరగానే చాలా మంది భావిస్తున్నారు. అందుకే రాష్ట్రపతి కోటాలో బీజేపీ పదవి ఇస్తే తీసుకోవడంలో తప్పు లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు.

# కాగల కార్యం తీరిస్తున్న కౌశిక్ రెడ్డి

**కరీంనగర్, జనవరి 18, వెలుతురు:**

కాగల కార్యం కౌశిక్ రెడ్డి తీర్చుతుంటే.. రేవంత్ రెడ్డి ఎందుకు తొందర పడుతున్నట్టు?ఇప్పటికే చాలా అరెస్టులు జరిగిపోయాయి.. ముస్ముందు జరిగే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఉపయోగం లేదు. భారత రాష్ట్ర సమితికి జరిగిన నష్టం కూడా లేదు. ఇలా అరెస్టు జరుగుతుంటే.. అలా బెయిల్ వచ్చేస్తోంది. అంత వీక్ గా పోలీసులు కేసులు పెడుతున్నప్పుడు.. ప్రభుత్వం ఇంత హంగామా చేయడం నిజంగా ఎందుకని ప్రశ్న సగటు కాంగ్రెస్ కార్యకర్త నుంచి వినిపిస్తోంది.: ప్రస్తుత ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న తీరు.. వారు బెయిల్ మీద బయటికి వస్తున్న తీరు ఒకింత హైడ్ అండ్ సీక్ గేమ్ ను తలపిస్తోంది. సహజంగా ఈ పరిణామాన్ని ప్రజల్లో సానుభూతిగా మలచుకోవడానికి భారత రాష్ట్ర సమితి రకరకాల ప్రయత్నాలు చేస్తోంది.. అందువల్లే జనంలోకి అక్రమ కేసులు అంటూ బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. ఈ కేసులతో తమకు ఏమి కాదని గులాబీ నేతలకు కూడా తెలుసు. కాకపోతే వారికి కావాల్సింది ప్రచారం.. ప్రజల్లో పెంచుకోవలసిన ఇమ్యూనిటీ.. దానివల్లే తాము బలపడతామని వారికి కూడా తెలుసు.. అందువల్లే ప్రభుత్వం పెట్టే ఏ చిన్నపాటి కేసునైనా సరే గులాబీ నేతలు పెద్దగా ప్రచారం చేసుకుంటున్నారు. సొంత మీడియా, సోషల్ మీడియాలో యోధులు లాగా ప్రజెంట్ చేసుకుంటున్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 13 నెలలు దాటిపోయింది. ఈరోజుకు కూడా గులాబీ అగ్ర నేతలు కేటీఆర్, హరీష్ రావు, కవితను ఫిక్స్ చేసే ఒక కేసును కూడా గట్టిగా పెట్టలేకపోయాడు.. ఆరోపణల వరకు మాత్రమే పరిమితమవుతున్న ఆయన.. ఏ కేసులను బలమైన సాక్ష్యాలను బయట పెట్టలేకపోయారు. అందువల్లే లొట్ట పీస్ కేసు అని కేటీఆర్ అంటున్నాడు. ఏం పీక్కుంటావో పీక్కో అంటూ సవాల్ విసురుతున్నాడు. ఉదాహరణకి ఫార్ములా కేసు తీసుకుంటే.. గవర్నర్ ఆల్రెడీ పర్మిషన్ ఇచ్చారు. ఇందులో ఏసీబీ, ఈడీ ఎంటర్ అయింది. ఈ కేసు వల్ల కేటీఆర్ కు ఏమీ కాదని.. గ్రీన్ కో విరాళాల గురించి కాంగ్రెస్ సోషల్ మీడియాలో మొత్తుకుంటున్నప్పటికీ.. పెద్దగా అందులో కేటీఆర్ బుక్ అయ్యే అవకాశం లేదు. మహా అయితే కొద్దిరోజులపాటు కేటీఆర్ జైల్లో ఉంటాడు.. అంతే అంతకుమించి ఏమీ ఉండదు. మరోవైపు ఎన్నికల బాండ్లు చట్టబద్ధమైనప్పుడు.. గ్రీన్ కో కంపెనీ పై ప్రభుత్వం తీసుకునే చర్యలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరం.క్యాబినెట్ ఆమోదం లేకుండానే.. సర్కారు సమ్మతి తెలపకుండానే నిధులు ఇచ్చారనే విషయంపై కేసు పెట్టారు. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా ఇందులో ప్రవేశించింది. కానీ విధానపరమైన లోపాలు వేరు.. అవినీతి అనేది వేరు.. ఈ కేసులో అవినీతిని నిరూపించడం చాలా కష్టమని అధికారులు అంటున్నారు.. కవిత మీద ఆమధ్య ఢిల్లీ మద్యం ముడుపుల కేసు నమోదయింది. చివరికి ఆమెకు బెయిల్ వచ్చింది. అయితే అన్ని రోజులు ఆమె జైల్లో ఉండడం రేవంత్ ఘనత కాదు.. కానీ ఆ కేసు తర్వాత.. బెయిల్ మీద వచ్చి విడుదలైన తర్వాత కవిత మరింత బలోపేతమైంది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో తిరుగుతోంది. ఇలా కేసులు పెట్టడం ద్వారా గులాబీ నేతల మీద క్షేత్రస్థాయిలో ప్రజల్లో సానుభూతి పెరుగుతుంది అంటే.. ఈ ప్రశ్నకు సమాధానం లభించడం కష్టమే.ఉదాహరణకు పాడి కౌశిక్ రెడ్డి ఉదంతాన్ని పరిగణలోకి తీసుకుంటే.. పోలీసులు అరెస్టు చేసి హడావిడి చేశారు.. అత్యంత వీక్ గా రిమాండ్ రిపోర్ట్ రెడీ చేశారు. ఈ మాత్రం దానికి రచ్చ రచ్చ చేశారు.. బెయిల్ ఇచ్చే కేస్ అయితే.. ఎందుకు అరెస్ట్ చేశారో పోలీసులకే తెలియాలి. కౌశిక్ రెడ్డి దారుణంగానే మాట్లాడుతున్నాడు. దురుసుగా వ్యవహరిస్తున్నాడు. అలాంటి వాళ్ళ జోలికి రేవంత్ వెళ్లకపోవడమే మంచిది. ఐనా కాగల కార్య కౌశిక్ రెడ్డి తీర్చుతుంటే రేవంత్ రెడ్డి తొందరపడటం నిజంగా హాస్యాస్పదం. స్థూలంగా చెప్పాలంటే నేటికి రేవంత్ రెడ్డికి అధికారుల మీద పట్టు దొరకలేదు. ఎప్పటికప్పుడు కేసులు వివరాలు గులాబీ నేతలకు వెళ్లిపోతున్నాయి. ఈ లెక్కన చూస్తే రేవంత్ ఎలాంటి అడుగులు వేసినా.. కష్టమే.. ఎందుకంటే ఇంటిగుట్టు లంకకు చేటు.




# ట్రిపుల్ఆర్ సాత్‌పై గందరగోళం!

- రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ఎన్‌హెచ్ఏఐ విస్మయం
- వికసిత్ భారత్‌లో చేపడతామని చెప్పిన కేంద్రం
- అయినా డీపీఆర్ పేరుతో రాష్ట్ర సర్కారు హడావుడి

**హైదరాబాద్, జనవరి 18, వెలుతురు:**

రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో ప్రాంతీయ రింగు రోడ్డు (ట్రిపుల్ ఆర్) దక్షిణ భాగం వ్యవహారం గందరగోళంగా మారింది. వికసిత్ భారత్-2047 కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) ఆధ్వర్యంలో చేపట్టనున్నట్టు కేంద్రం ఇదివరకే ప్రకటించింది. అయినా దీనిపై డీఆర్ఎస్ తయారీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం హడావుడి చేస్తున్నది. తాము చేపట్టే ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ ఎందుకు తయారు చేయిస్తున్నదని ఎన్‌హెచ్ఏఐ అధికారులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ట్రిపుల్ ఆర్‌కు అంకురార్పణ జరగ్గా, అప్పటి కేసీఆర్ సర్కారు విజ్ఞప్తిమేరకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఇందులో భాగంగా సంగారెడ్డి నుంచి నర్సాపూర్, మాసాయిపేట్, తూప్రాన్, గజ్వేల్, ప్రజ్ఞాపూర్, యాదాద్రి, వలిగొండ మీదుగా చౌటుప్పల్ వరకు 158.65 కిలోమీటర్ల మేర ఉత్తర భాగం, చౌటుప్పల్ నుంచి సంస్థాన్ నారాయణపూర్, చండూరు, మర్రిగూడ, ఆమన్‌గల్లు, కేశంపేట్, షాద్‌నగర్, షాబాద్, చేవెళ్ల, నవాబ్‌పేట మీదుగా సంగారెడ్డి వరకు 189 కిలోమీటర్ల మేర దక్షిణ భాగాన్ని నిర్మించాలని గతంలో ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించారు. రోడ్డును ఉత్తర, దక్షిణ భాగాలుగా కేంద్రం విభజించింది. ట్రాఫిక్ అధ్యయనం ప్రకారం దక్షిణ భాగానికి ఇప్పుడే తొందరేమీలేదని నిర్ణయించి ఉత్తర భాగం పనులను 'భారత్ మాల' కార్యక్రమంలో మంజూరు చేసింది. భూసేకరణలో సమస్యల కారణంగా ఇంతకాలం జాప్యం జరగ్గా, ఇటీవలే ఉత్తర భాగం పనులను ఐదు ప్యాకేజీలుగా విభజించి టెండర్లను ఆహ్వానించారు. డీపీఆర్ రూపకల్పన సందర్భంగా ఉత్తర భాగం పొడవు 158.65 నుంచి 161.5కి పెరిగింది. ఉత్తర భాగం పనులతోపాటే దక్షిణ భాగం పనులను కూడా పూర్తిచేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి చేయగా, వికసిత్ భారత్-2047లో చేపడతామని కేంద్రం ఆనాడే హామీ ఇచ్చింది.



పనులపై ద్వంద్వ వైఖరి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక దక్షిణ భాగం పనులను తామే చేపడతామని ప్రకటించింది. ఈ మేరకు ఆర్అండ్‌బీ శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో అధికారుల కమిటీని ఏర్పాటుచేయడమే కాకుండా కన్సల్టెంటు ద్వారా మరో అలైన్‌మెంట్‌ను రూపొందించింది. కొత్త అలైన్‌మెంటు ప్రకారం పొడవు 189 కిలోమీటర్ల నుంచి 195కి పెరిగింది. ఈ అలైన్‌మెంట్ ప్రకారం రహదారి నిర్మాణంపై సీఎం అధ్యక్షతన పలుమార్లు సమావేశాలు కూడా నిర్వహించారు. రహదారి వెళ్తున్న ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో సామాజిక ఆర్థిక సర్వేను కూడా నిర్వహించారు. భూసేకరణ సహా రహదారి నిర్మాణానికి దాదాపు రూ.20 వేల కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనాలను రూపొందించారు. ఎన్‌హెచ్ఏఐ ఆధ్వర్యంలో రహదారిని నిర్మిస్తే.. భూసేకరణ ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వం సగం భరిస్తే సరిపోతుంది. రహదారి నిర్మాణం పూర్తిగా కేంద్రం ఆధ్వర్యంలోనే నిర్మిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తే ఖర్చు మొత్తం రాష్ట్రమే భరించాల్సి ఉంటుంది. దీంతో రాష్ట్ర సర్కారు ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం నిర్మించాలనే ఆలోచనను విరమించుకున్నది. అంతేకాదు, దక్షిణ భాగం పనులు త్వరలో చేపట్టాలని కేంద్రానికి లేఖ రాసింది. డీపీఆర్ రూపకల్పన ఎందుకో?: త్వరగా దక్షిణభాగం పనులు చేపట్టాలని కోరుతున్న రాష్ట్రం.. ఇదే దక్షిణ భాగం కోసం డీపీఆర్ రూపకల్పనకు టెండర్లను ఆహ్వానించడంపై గందరగోళం నెలకొన్నది. ఎన్‌హెచ్ఏఐ చేపట్టిన ప్రాజక్టు కోసం అలైన్‌మెంట్ నుంచి డీపీఆర్‌ల తయారీ, టెండర్ల ప్రక్రియను అంతా ఆ సంస్థయే చూసుకుంటుంది. డీపీఆర్ ఖరారయ్యాక రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏవైనా అభ్యంతరాలున్నా, మార్పులు, చేర్పులు ఉన్నా సూచించవచ్చు. ఇక్కడ ఏకంగా రాష్ట్ర ప్రభుత్వమే డీపీఆర్ రూపొందించడం వెనుక కారణం ఏమిటనేది ఎవరికీ అంతుబట్టడం లేదు. ఎన్‌హెచ్ఏఐ వద్ద మాత్రం ఇప్పటికీ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూపొందించిన ముసాయిదా అలైన్‌మెంట్ మాత్రమే ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మార్చిన అలైన్‌మెంట్ ఇంకా ఎన్‌హెచ్ఏఐకి చేరనేలేదు. రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ రూపొందిస్తున్న విషయం కూడా తమకు తెలియని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ డీపీఆర్‌ను ఎన్‌హెచ్ఏఐ ఏ మేరకు పరిగణనలోకి తీసుకుంటుందనేది కూడా తేలాల్సి ఉన్నది.

# సంక్రాంతి బరిలో 3 వేల కోట్ల పందేలు

**విజయవాడ, జనవరి 18, వెలుతురు:**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ఓవైపు పిండి వంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, పూజలు, భోగి మంటలు జరుపుకున్నారు. మరోవైపు కోడి పందాలు, గుండాటలతోపాటు అనేక క్రీడా పోటీలు కొనసాగాయి. కోడి పందాలు జరిగిన ప్రాంతాలు మినీ స్టేడియం నే తలపించాయి. ఎటు చూసినా టెంట్లు, కుర్చీలు, ఎల్ఈడి స్క్రీన్లు, గ్యాలరీలు, కామెంట్రీ లు? ఇలా ఒకటేమిటి అన్ని చిత్ర విచిత్రాలు కొనసాగాయి.ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాలతో పాటు కోస్తా జిల్లాల్లో కోడి పందాలు కొనసాగాయి. భారీగా బరులు ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు రెండు వేల కోట్ల రూపాయల వరకు బెట్టింగ్ కొనసాగినట్లు ప్రచారం నడుస్తోంది. కోనసీమ నుంచి మొదలుపెడితే రాయలసీమ వరకు పంద్యాలు కొనసాగినట్లు తెలుస్తోంది. సంక్రాంతి తొలి రోజు అయిన భోగినాడు 350 కోట్ల రూపాయల సాగగా? ఆ తరువాత సంక్రాంతి రోజున ఏకంగా 600 కోట్ల రూపాయల బెట్టింగ్ సాగినట్లు తెలుస్తోంది. కనుమ రోజు ఒక్క రోజే వెయ్యికోట్ల పందాలు జరిగినట్లు సమాచారం. పశ్చిమగోదావరి జిల్లాలో ఒక్క కోడిపందమే రికార్డు స్థాయిలో కోటి 25 లక్షలు పలికినట్లు చెబుతున్నారు. తాడేపల్లిగూడెం బైబోయిన వెంకటరామయ్య తోటలో భారీగా బెట్టింగ్ సాగినట్లు తెలుస్తోంది. ఏపీలోనే ఇది హైలెట్ అన్నట్లు సమాచారం.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో.. ఉమ్మడి తూర్పుగోదావరి( జిల్లాలోని కోనసీమ, కాకినాడ జిల్లాల్లో 500 కోట్ల రూపాయల మేర బెట్టింగ్ సాగినట్లు ప్రచారం నడుస్తోంది. కోడిపందాలతో సమానంగా గుండాట కూడా నడిచింది. ప్రధానంగా కాకినాడ జిల్లాలో మూడు రోజుల్లో 250 కోట్లకు పైగా పందాలు జరిగినట్లు సమాచారం. తూర్పుగోదావరి జిల్లాలో 150 కోట్లు, కోనసీమ జిల్లాలో 100 కోట్లు సాగగా.. గుండాట రూపంలో మరో 50 కోట్ల రూపాయలు బెట్టింగులు సాగాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 500 కోట్ల రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తోంది.

కాకినాడ జిల్లాలో.. కాకినాడ జిల్లాలో గుండాట వ్యాపారులకు కాసులు పంట పండించినట్లు తెలుస్తోంది. ఒక్కో గ్రామంలో రెండు నుంచి నాలుగు గుండాట బోర్డులను ఏర్పాటు చేశారట. అక్కడ లక్షల్లో లావాదేవీలు జరిగాయట. ప్రత్తిపాడు మండలంలోని ఓ గ్రామంలో సంక్రాంతి మూడు రోజులు కలిపి ఓ గుండాట నిర్వాహకుడు ఏకంగా కోటి 20 లక్షల బిజినెస్ సాగించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఓ వ్యాపారి అయితే 25 లక్షల రూపాయలు సంపాదించినట్లు తెలుస్తోంది. మురమళ్ళ, కరప లో సైతం భారీగా గుండాట సాగినట్లు సమాచారం.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో.. ఉమ్మడి కృష్ణాజిల్లాలో కోడిపందాలు, పేకాట శిబిరాలు భారీగా నడిచినట్లు సమాచారం. తెలంగాణ సరిహద్దు అయిన జగ్గయ్యపేట నుంచి మచిలీపట్నం, హనుమాన్ జంక్షన్ వరకు బరులను ఏర్పాటు చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో సాగిన కోడిపందాలలో 400 కోట్ల రూపాయలు చేతులు మారినట్లు స్థానికులు చెబుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక్కో పందెం లక్ష నుంచి 7 లక్షల వరకు సాగినట్లు తెలుస్తోంది. వీఐపీ వరుణ్ లో అయితే మూడు నుంచి ఐదు లక్షలకు పైగానే పందాలు కాసినట్లు స్థానికులు చెబుతున్నారు. మొత్తానికి అయితే కోడిపందాల రూపంలో దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు బెట్టింగ్ జరగడం విశేషం.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసిన మంచు మనోజ్



కుటుంబ వివాదాల నేపథ్యంలో నటుడు మంచు మనోజ్ శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ని కలిశారు. ఆస్తుల విషయంలో నటుడు మోహన్ బాబు ఫ్యామిలీలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలోనే ఒకరిపై మరోకరు ఫిర్యాదులు కూడా ఇచ్చారు. అయితే మనోజ్‌పై తన తండ్రి మంచు మోహన్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు హాజరయ్యాడు మనోజ్. ఈ విచారణలో ఇటీవల చోటు చేసుకున్న సంఘటనల గురించి మనోజ్ వివరించాడు. జల్‌పల్లిలోని తన నివాసాన్ని కొందరు ఆక్రమించుకున్నారని.. తన ఆస్తుల్లో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని కోరుతూ.. కొన్ని రోజుల క్రితం మోహన్ బాబు జిల్లా మేజిస్ట్రేట్‌ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. అయితే మోహన్ బాబు ఫిర్యాదు మేరకు జల్‌పల్లిలో నివాసం ఉంటున్న మనోజ్‌కు కలెక్టర్ నోటీసులు పంపించారు. దీంతో ఈ ఫిర్యాదుకు సంబంధించి కలెక్టర్ ముందు విచారణకు హాజరు అయ్యాడు మనోజ్.

## ఒంటరిగా వస్తా.. కలిసి మాట్లాడుకుందాం

### - మంచు మనోజ్



మంచు ఫ్యామిలీలో గత కొన్ని రోజులుగా ఆస్తుల విషయంలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఇదిలావుంటే నిన్నటి నుంచి మంచు విష్ణు, మంచు మనోజ్‌లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇప్పటికే విష్ణు, మనోజ్‌లు సింహం, కుక్క రిఫరెన్స్‌లు వాడగా.. ఇవి ట్విట్టర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే తాజాగా మంచు మనోజ్ పెట్టిన కూర్చొని మాట్లాడుకుందాం అనే పోస్ట్ ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. నువ్వు చాలా క్యూట్. మనం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నాన్న, ఇంట్లోని మహిళలు, ఉద్యోగులు మిగిలిన వాళ్లను పక్కనపెట్టి మనమే చర్చించుకుందాం. ఏం అంటావు.? ఈ మీటింగ్‌కి నేను ఒంటరిగానే వస్తాను అని మాటిస్తున్న. నీకు నచ్చిన వాళ్లను నువ్వు తీసుకురావచ్చు. లేదా మనం మంచి హెల్తీ డిబేట్ పెట్టుకుందాం. నీ కరెంట్‌తీగ అంటూ మనోజ్ రాసుకోచ్చాడు. అయితే ఈ పోస్ట్‌కి ఎవరిని ట్యాగ్ చేయలేదు మనోజ్. కానీ ఇది విష్ణుని ఉద్దేశించి మాత్రమే మనోజ్ పెట్టినట్లు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా దీనిపై విష్ణు ఏం అంటాడో చూడాలి.

## జేసీ ప్రభాకర్ రెడ్డిపై మాధవి లత ఫిర్యాదు


సినిమా రంగంలో ఉన్న మహిళలపై అనుచితంగా మాట్లాడిన టీడీపీ నాయకుడు జేసీ ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సినీ నటి మాధవి లత కోరారు. ఈ మేరకు శనివారం 'మా' అసోసియేషన్ ట్రెజరర్ శివ బాలాజీకి ఫిర్యాదును అందజేశారు. సినీరంగంలోని మహిళలపై జరుగుతున్న వ్యక్తిత్వ హననం చేస్తూ సినిమా వారిపై ఆరోపణలు చేయడం కరెక్టు కాదంటూ పేర్కొన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఫిల్మ్ ఛాంబర్‌తో పాటు మానవహక్కుల సంఘానికి, పోలీసులకు, ఫిల్మ్ ఇండస్ట్రీకి ఫిర్యాదు చేశాను. ఎవరూ స్పందించలేదు. అందుకే 'మా' కు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. న్యాయం కోసం పోరాడుతానంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.



## క్షమించండి సార్..

### సైఫ్ అలీఖాన్‌కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పటివరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకోచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకోచ్చింది.



## థమన్ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి

బాలకృష్ణ డాకు మహారాజ్ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పబుద్ధి కావడం లేదు. అలా చేబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది.





ఒక సక్సెస్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకొండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకోచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్ గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.

## సైఫ్ దాడి నిందితుడికి మాఫియాకు సంబంధం లేదు

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన దుండగుడు ఇంకా పరారీలో ఉన్నాడు. అతని కోసం ముంబై పోలీసు శాఖకు చెందిన 30 బృందాలు ఇంకా గాలిస్తున్నాయి. సైఫ్‌పై దాడితో అండర్‌వరల్డ్‌కు లింకు లేదని ఆ రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. అటాకర్ ఎటువంటి క్రిమినల్ గ్యాంగ్‌కు పనిచేయడం లేదన్నారు. అసలు ఎవరి ఇంట్లోకి ఎంటర్ అయ్యాడన్న విషయంలో కూడా ఆ వ్యక్తికి క్లారిటీ ఉండకపోవచ్చు అని పోలీసులు తెలిపారు. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తరహాలో ఉన్న ఓ కార్పెంటర్‌ను అదుపులో తీసుకున్నారు పోలీసులు. బాంద్రా పోలీసు స్టేషన్లో అతన్ని విచారించిన తర్వాత రిలీజ్ చేశారు. ఖాన్‌పై జరిగిన అటాక్‌తో అతనికి సంబంధం లేదన్నాడు. ఈ కేసులో ఇప్పటి వరకు ఎవర్నీ అరెస్టు చేయలేదన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి ఫోటో సీసీటీవీ ఫుటేజ్‌కు చిక్కింది. సైఫ్ అలీఖాన్ ఉండే సద్గురు శరన్ అపార్ట్‌మెంట్‌లోకి ఆ రోజు తెల్లవారుజామున 2.30 నిమిషాలకు ఓ వ్యక్తి ముఖానికి ఎరుపు రంగు స్కార్ఫ్ పెట్టుకుని మెట్ల మార్గంలో బిల్డింగ్ ఎక్కినట్లు పోలీసులు చెప్పారు. దొంగతనం చేయాలన్న ఉద్దేశంతోనే ఆ వ్యక్తి సైఫ్ ఇంట్లోకి ప్రవేశించినట్లు మహారాష్ట్ర మంత్రి యోగేశ్ కదమ్ తెలిపారు. కత్తి దాడితో అండర్‌వరల్డ్ లింక్ లేదన్నాడు. ప్రస్తుతం సైఫ్ లీలావతి ఆస్పత్రిలో కోలుకుంటున్నాడు. మరో రెండుమూడు రోజుల్లో అతన్ని డిశ్చార్జ్ చేయనున్నారు.



## నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ : బాలకృష్ణ



నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నిరవాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ అని, జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.



### సీనియర్ ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ నివాళులు అర్పించారు. శనివారం ఉదయం అన్న కల్యాణ్ రామ్‌తో కలిసి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుకున్న ఎన్టీఆర్.. తాత సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వారి అభిమానులు ఎన్టీఆర్ ఘాట్‌కు తరలివచ్చారు. కాగా, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతి కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులర్పించారు. ఇక, సీనియర్ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించానున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.


## సోషల్ మీడియా విషయంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, జనవరి 18 వెలుతురు:**
ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రపంచంలో ఎక్కడా లేని ఓ కీలక చట్టం అమలు చేయబోతోంది. సోషల్ మీడియాలో 16ఏళ్ల లోపు పిల్లలను బ్యాన్ చేసే బిల్లుకు అక్కడి ప్రతినిధుల సభ (102ఓట్లు అనుకూలం, 13వ్యతిరేకం) ఆమోదం లభించగా సెనెట్కు పంపింది. అక్కడ పాసై అమల్లోకి వస్తే టిక్టాక్, ఫేస్బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్ఫామ్లు పిల్లల రిజిస్ట్రేషన్లను అడ్డుకోవాలి. లేకపోతే 50 మిలియన్ డాలర్ల ఫైన్ వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వం కొత్త ప్రణాళికతో ముందుకు సాగడానికి సిద్ధమవుతుండగా, కొన్ని ప్రధాన సాంకేతిక సంస్థలు దీనికి వ్యతిరేకంగా తమ స్వరాన్ని పెంచాయి, తదుపరి విచారణల కోసం బిల్లును ఆలస్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరాయి.ప్రతిపాదిత చట్టం ప్రకారం, 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆస్ట్రేలియన్ పిల్లలు Instagram, Facebook, Snapchat eT]jáTT Redditతో సహా సామాజిక ప్లాట్ఫారమ్లలో ఖాతాలను సృష్టించలేరు. ద్వారా హైలైట్ చేయబడింది బ్లూమ్బెర్గ్తక్కువ వయస్సు ఉన్న పిల్లలు తల్లిదండ్రుల అనుమతితో నిషేధాన్ని కూడా దాటలేరు. సామాజిక ప్లాట్ఫారమ్లు పరిమితిని వర్తింపజేయడానికి బాధ్యత వహిస్తాయి, అయితే ఏదైనా ఉల్లంఘన ప్లాట్ఫారమ్కు గరిష్టంగా ూవి50 మిలియన్ (వి32.5 మిలియన్) వరకు జరిమానా విధించవచ్చు. ఇప్పుడు, +శీశీస్త్రశ్రీవ, వీమ్ఖ, మరియు ూఅసెశీని తమ ఆందోళనలను ఆస్ట్రేలియన్ సెనేట్కు సమర్పించాయి, పిల్లలపై దాని సంభావ్య ప్రభావాన్ని బాగా అర్థం చేసుకోవడానికి చట్టాన్ని ఆమోదించడంలో ఆలస్యం చేయాలని పిలుపునిచ్చారు. ఏదైనా సంభావ్య నిషేధం "వయస్సు హామీ సాంకేతికత యొక్క ఆచరణాత్మక వాస్తవికతను విస్మరిస్తుంది" కాబట్టి వయస్సు ధృవీకరణ ట్రయల్ ఫలితాల కోసం ప్రభుత్వం వేచి ఉండాలని +శీశీస్త్రశ్రీవ మరియు వీమ్ఖ వాదించాయి. మెటా సమర్పణలో పేర్కొన్నట్లుగా, "అటువంటి ఫలితాలు లేనప్పుడు, పరిశ్రమ లేదా ఆస్ట్రేలియన్లు బిల్లుకు అవసరమైన వయస్సు హామీ యొక్క స్వభావం లేదా స్థాయిని లేదా ఆస్ట్రేలియన్లపై అటువంటి చర్యల ప్రభావాన్ని అర్థం చేసుకోలేరు." టీనేజ్ యువత ఎక్కువగా సోషల్ మీడియా బారిన పడటం వల్ల తప్పుడు ప్రవర్తన, విద్యార్థుల చదువులు, ఆటలపై ఎక్కువగా ప్రభావం చూపుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో కూడా..యువతపై స్మార్ట్ఫోన్లు, సోషల్ మీడియా ప్రభావాలపై పరిశోధనను కూడా చేసినట్లు ప్రస్తావించారు. మీడియా రెగ్యులేటర్ ఆఫ్కామ్కు వ్యూహాత్మక ఉద్దేశ లేఖలో ఆన్లైన్ సేఫ్టీ యాక్ట్ (OSA) కింద రెగ్యులేటర్ కొత్త అధికారాలను పొందుతున్నందున కైల్ తన ప్రాధాన్యతలను వివరించారు. అయితే యూకేలో ఎప్పటి నుంచి కార్యరూపం దాల్చనుందనే విషయం మాత్రం తెలియాల్సి ఉంది.

## సరుకు లోడింగ్‌లో ఈస్ట్ కోస్ట్ రైల్వే రికార్డు

**ఎంవిపి కాలనీ (విశాఖ) జనవరి18 వెలుతురు:**
2024-25 ఆర్థిక సంవత్సరంలో 290 రోజుల్లోనే 2003 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్ చేయడం ద్వారా ఈస్ట్ కోస్ట్ రైల్వే గత రికార్డులను బద్దలు కొట్టిందని రైల్వే అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దేశంలోని ఏ రైల్వే జోనూ సాధించని విధంగా 2025 జనవరి 15 నాటికి ఈ మైలు రాయిని చేరుకుందని పేర్కొన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే 2023- 24 ఆర్థిక సంవత్సరంలో ఇదే మైలురాయిని చేరుకోవడానికి 295 రోజులు పట్టగా, ఈ ఏడాది 5 రోజుల ముందుగానే ఆ మైలురాయిని అందుకుందని తెలిపారు. గతంలో 200 మెట్రిక్ టన్నుల సరుకు లోడింగ్కు 300 రోజులు పైనే పట్టేదని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే 1.6 శాతం సరుకు రవాణా పెరిగిందని తెలిపారు. ఈ రవాణాలో 119.637 మెట్రిక్ టన్నుల బొగ్గు, 7.67 మెట్రిక్ టన్నుల ఉక్కు కర్మాగారాలకు ముడిసరుకులు, 15.991 మెట్రిక్ టన్నుల పిగ్ ఐరన్ అండ్ ఫినిష్డ్ స్టీల్, 24.426 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం, 0.88 మెట్రిక్ టన్నుల సిమెంట్, 2.226 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు, 5.477 మెట్రిక్ టన్నుల ఎరువులు, 2.317 మెట్రిక్ టన్నుల మినరల్ ఆయిల్, 4.372 మెట్రిక్ టన్నుల సరుకులు రవాణా జరిగినట్లు వివరించారు. ఈ సరుకు రవాణా ద్వారా ఈస్ట్ కోస్ట్ రైల్వే ఆదాయం రూ.20.288 కోట్లు ఆదించిందనిపేర్కొన్నారు. ప్రధానంగా డబ్లింగ్ మూడు, నాలుగవ లైన్ ప్రాజెక్టలతో కొత్త రైలు మార్గాల నిర్మాణం, కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల ద్వారా పరిశ్రమలను- ఒడరేవులను అనుసంధానం, కీలకమైన సరుకు రవాణా కేంద్రంగా జోన్ను బలోపేతం చేయడం, సకాలంలో సరుకు రవాణా, పరిశ్రమలతో నిరంతరం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడం వంటి అంశాలు కీలక పాత్ర పోషించాయని వివరించారు.




# కుంభమేళాకు పెరుగుతున్న భక్తజన తాకిడి

- దేశవిదేశీ భక్తుల రాకతో ప్రత్యేక ఆకర్షణ

**ప్రయాగ్‌రాజ్,జనవరి18( వెలుతురు):**
కుంభమేళా జరుగుతున్న త్రివేణీ సంగమ తీరం భక్తకోటితో నిండిపోతోంది. కనుచూపుమేర ఎటుచూసినా భక్తుల పుణ్యస్నానాలే కనిపిస్తున్నాయి.రోజూ రెండుకోట్లకు తగ్గకుండా భక్తులు వస్తున్నట్లుగా అంచనా వేస్తున్నారు. మరీ ముఖ్యంగా.. విదేశీయులు సైతం కాషాయ వస్త్రాలు, రుద్రాక్షలు ధరించి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ఆధ్యాత్మిక సంగమం ఒక విశ్వ సంబరంగా మారింది. నదీ స్నానం సర్వ పాప హరణం అని హిందూ ధర్మశాస్త్రం చెబుతోంది. అందులోనూ పరమ పవిత్రమైన గంగా నది, తోడుగా యమున, అంతర్వాహినిగా సరస్వతి ఒకేచోట సంగమించే ప్రదేశంలో నదీ స్నానం ఆచరించడం జన్మజన్మల పాపాలను హరిస్తుందనేది హిందువుల విశ్వాసం. పైగా.. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా ఇది. ఇప్పుడు తప్పితే . మళ్లీ ఇలాంటి మహా కుంభమేళాలో పాల్గొనడం దాదాపుగా అసాధ్యం. అందుకే.. పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. అందులోనూ, మకర సంక్రాంతి నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం రావడంతో.. వివిధ వర్గాలకు చెందిన 13 అఖాడాలు మహాకుంభమేళాకు వచ్చాయి. ఈ అఖాడాలు తెల్లవారుజామున 3 గంటలకు బ్రహ్మముహూర్తంలో అమృత స్నానాలు ప్రారంభించేస్తున్నారు. ఏరోజు కూడా కోటిన్నరకు తగ్గకుండా భక్తులు అమృత స్నానాలు ఆచరించినట్లు మహా కుంభమేళా అధికారులు ప్రకటించారు. దాదాపు 10 వేల ఎకరాల కుంభనగర్‌లో



ఎటుచూసినా భక్తగణమే కనిపిస్తున్నారు. సంక్రాంతి తరువాత వచ్చే ఉత్తరాయణ పుణ్య తిథి.. ఫిబ్రవరి 3వ తేదీన వచ్చే వసంత పంచమి. ఆ రోజు కూడా భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇక ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది విదేశీయుల గురించి. సామాన్యులు, సాధువులు, అఖాడాలతో కలిసి పుణ్యస్నానం ఆచరించేందుకు అమెరికా, యూరప్, ఇతర దేశాల నుంచి తరలి వస్తున్నారు. బహుశా తాము గత జన్మలో భారత్‌లో పుట్టి ఉంటామంటూ సగర్వంగా చెప్పుకుంటున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేయడం తమకు దక్కిన వరం అని సంబరపడిపోతున్నారు ఫారెనర్స్. పైగా.. ఏర్పాట్లు కూడా అంతే ఘనంగా చేసింది యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం. ఈసారి 40 కోట్ల మంది వస్తారనే అంచనాలతో.. అంతకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేశారు. ఇక సంధ్యాసమయంలో త్రివేణీ సంగమం ఘాట్ వద్ద నదీమతల్లికి ఇచ్చే హారతుల్ని చూసేందుకు రెండు కళ్లూ చాలడం లేదు.

# 150 శాతం పెరిగిన విమానయానం






**అలహాబాద్, జనవరి18, వెలుతురు:**
ప్రయాగ్‌రాజ్ ఇప్పుడు ప్రత్యక్ష.. వన్-హాప్ విమానాల ద్వారా 20కి పైగా గమ్యస్థానాలకు కనెక్ట్ చేశారు. గత కుంభ్ సమయంలో కేవలం ఒక (ఢిల్లీ)తో పోలిస్తే, ఈ సంవత్సరం మేళాకు యాత్రికులు, ఇతర పర్యాటకులను చేర్చడంలో విమాన యానం కీలక పాత్ర పోషిస్తోందని ఈక్సిగో గ్రూప్ సీఈవో అలోకే బాజ్‌పాయ్ చెప్పారు.. ఇక్సిగోలో విమాన బుకింగ్‌లలో నగరం సంవత్సరానికి 162 శాతం పెరుగుదల నమోదు చేయడంలో ఆశ్చర్యం లేదన్నారు. వారణాసి, లక్నో వంటి సమీప విమానాశ్ర యాలు బుకింగ్‌లలో వరుసగా 127. 42 శాతం వృద్ధిని సాధించా యి. ఈ మహాకుంభ్ ప్రారంభ ? ముగింపు వారాల్లో ప్రయాణానికి డిమాండ్ ఎక్కువగా ఉంటుందని మేక్ మై ట్రిప్ సహ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈవో రాజేష్ మాగో తెలిపారు. ప్రయాగ్‌రాజ్ కోసం శోధన లు సంవత్సరానికి 23 రెట్లు పెరిగినట్లు తెలిపారు.కోవిడ్ పూర్వ స్థాయిల కంటే తక్కువగా ఉన్న సమయంలో మహా కుంభ్ విదేశీ పర్యాటకుల రాకపోకలను పెంచుతుందని భావిస్తున్నారు.ఈ కుంభ్‌లో విదేశీ పర్యాటకుల సంఖ్య మునుపటి వాటి కంటే చాలా ఎక్కువగా ఉందని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ ప్రెసిడెంట్ రాజీవ్ మెహ్రా పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ టూరిజం శాఖ చేపట్టిన భారీ ప్రచార కార్యక్రమం సత్ఫలితానిస్తుందన్నారు. విమానా లతో పాటు రైళ్లు కూడా మహా కుంభానికి వెళ్లే పర్యాటకులతో రద్దీగా ఉన్నాయి."ప్రయాగ్‌రాజ్ కోసం రైలు బుకింగ్‌లు సంవత్సరా నికి 187 శాతం పెరిగాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, బుకింగ్‌లలో 57 శాతం సోలో ట్రావెలర్లు, 39 శాతం మహిళలు ఉన్నారు. గ్రూప్ బుకింగ్‌లు 43 శాతం ఉన్నాయి," అని ఇక్సిగో ట్రైన్స్,సీఈవో దినేష్ కుమార్ కోథా తెలిపారు.ప్రధాన మెట్రో నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్, చుట్టుపక్కల విమానాశ్రయాలకు వన్-వే విమాన ఛార్జీలు 30 రోజుల ముందుగా బుక్ చేసుకుంటే సగటున రూ. 7,000-10,000 మధ్య ఉంటుంది. అయితే, భోపాల్- ప్రయాగ్‌రాజ్ వంటి కొన్ని రూట్‌లలో అత్యధిక డిమాండ్.. పరిమిత విమాన లభ్యత కారణంగా ఛార్జీలు రూ. 17,000 వన్-వేకి పెరిగాయి. పవిత్ర స్నానం తేదీల కంటే ముందు ప్రయాణానికి ఛార్జీలు కూడా ఎక్కువగా ఉన్నాయి . ఉదాహరణకు, ఈక్సిగో ప్రకారం, ముంబై వంటి కీలకమైన మెట్రోల నుండి జనవరి 27న నాన్-స్టాప్ విమానాలకు వన్-వే రూ. 27,000. ప్లాట్‌ఫారమ్ మహా కుంభ్ కోసం మైక్రోసైట్‌ను కూడా ప్రారంభించింది.. ఇందులో ప్రయాణం, వసతి ఎంపికలు, భద్రతా చిట్కాలు, ఆచారాలు, కార్యకలాపాలు.. తదితర వివరాలు ఉన్నాయి.జైపూర్, బెంగళూరు, నాగ్‌పూర్, కొచ్చి, ముంబై వంటి నగరాల నుండి ప్రయాగ్‌రాజ్‌కి విమాన ఛార్జీలు గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 3 రెట్లు పెరిగాయని క్లియర్‌ట్రిప్ చీఫ్ బిజినెస్ అండ్ గ్రోత్ ఆఫీసర్ అనుజ్ రాఠీ తెలిపారు.ఢిల్లీ-ప్రయాగ్‌రాజ్, ముంబై-వారణాసి కీలకమైన ఫీడర్ రూట్‌లలో ట్రాఫిక్ పెరుగుతోందని కాక్స్ & కింగ్స్ ప్రెసిడెంట్ రామలింగం ఎస్ అన్నారు. అహ్మదాబాద్, పూణే వంటి టైర్ 2 నగరాల నుండి ఉత్తరప్రదేశ్‌లోని గమ్యస్థానాలకు అనుసంధానించే విమానాలు కూడా అధిక డిమాండ్ తో ధరలు పెరిగాయి. విమాన ఛార్జీలు మహా కుంభ తేదీలలో 70 శాతం పెరిగాయి.ఈ మహా కుంభ్ లో 2,000 టెంట్‌లతో కూడిన మినీ సిటీకి బలమైన డిమాండ్ కనిపిస్తోందని, భక్తులు పవిత్ర స్థలంలో దగ్గరగా లీనమయ్యే అనుభూతిని కోరుకుంటున్నారని మాగో చెప్పారు.గుడారాల విషయానికొస్తే, లగ్జరీ నుండి డార్మిటరీ వరకు విస్తృత ఎంపిక ఉంది. ప్రైవేట్ సంస్థలు, కార్పొరేట్లచే నిర్వహించబడే గుడారాలు, ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్‌నెస్) వంటి మతపరమైన సంస్థలు కూడా నిర్వహించబడుతున్నాయి.ఈ కార్యక్రమానికి ముందే.. రోజుకు 1.5 నుండి 2 కోట్ల మంది సందర్శకులు వస్తారని అంచనా వేయడంతో, అనేక రకాల వసతి ఎంపికలను అందుబాటులోకి తెచ్చినట్లు పిట్టీ తెలిపారు. ఒక టెంట్‌కి రాత్రికి 12,500 నుంచి 50,000 రూపాయల వరకు ఖర్చవుతుందని కులకర్ణి సూచించారు.అల్టిమేట్ ట్రావెలింగ్ క్యాంప్ విలాసవంతమైన గుడారాల వంటి ప్రీమియం డిగ్‌లు, ఒక రాత్రికి రూ. 1 లక్ష ధరతో, రాచరికపు స్నానపు రోజులతో సహా కీలక తేదీల కోసం ఇప్పటికే పూర్తిగా బుక్ అయ్యాయి.. ఐఆర్‌సీటీసీ మహాకుంభ్ గ్రామ్, యూపిఎస్టీడీసీ టెంట్ కాలనీ వంటి ఇతర ఎంపికలు బేసిక్ నుండి డీలక్స్ వరకు వివిధ రకాల గదులను అందిస్తున్నాయి.. వీటి ధరలు రాత్రికి రూ. 1,500 నుండి రూ. 35,000 వరకు ఉంటాయని పిట్టీ చెప్పారు.ఈ ప్రాంతంలోని లగ్జరీ హోటళ్లు రాత్రికి రూ. 11,000 నుండి రూ. 30,000 వరకు వసూలు చేస్తున్నాయి.. కొన్ని ప్రీమియం సంస్థలు రూ. 40,000 వరకు ఉన్నాయి.ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ప్రయాగ్‌రాజ్ హోటల్ బుకింగ్‌లలో 10 రెట్లు పెరిగింది.. ఇక జనవరి ? ఫిబ్రవరిలో జరిగే మహా కుంభ తేదీల సమయంలో హోటళ్లు ఇప్పటికే 85 శాతానికి పైగా బుక్ అయ్యాయి.. జనవరి 13న ప్రారంభమైన మహా కుంభం ఫిబ్రవరి 26 వరకు కొనసాగుతుంది. ప్రీమియం ? మిడ్-రేంజ్ హోటళ్లు నెలల ముందే పూర్తిగా బుక్ అయ్యాయి. మిగిలిన వసతి గృహాలు కుంభం కాని నెలలతో పోలిస్తే 50-60 శాతం ధరలను పెంచుతున్నాయి. సమీప నగరాలు, వారణాసి, లక్నోలకు డిమాండ్ పెరుగుతోంది. అక్కడ, హోటళ్ల బుకింగ్‌లు 40-50 శాతం పెరిగాయి..45 రోజుల్లో సుమారు 40 కోట్ల మంది భక్తులు ప్రయాగ్రాజ్కు వస్తారని ప్రభుత్వ అంచనా వేసింది..ఈ నేపథ్యంలో పర్యాటక రంగం వృద్ధి మరింత పెరగనుంది.

# మళ్లీ పడిపోయిన యూరప్ జీడీపీ

**న్యూఢిల్లీ, జనవరి 18 వెలుతురు:**
జర్మనీ ఆర్థిక వ్యవస్థ బాహ్య షాక్‌లు, దేశీయ సమస్యలతో బాధపడుతోంది. వీటిలో రెడ్ టేప్, నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉన్నాయి. దీనిని ఎలా పరిష్కరించాలో రాజకీయ నాయకులు పలుపలు విధాలుగా ఆలోచిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను ఎలా పునరుద్ధరించాలనే దానిపై భిన్నాభిప్రాయాల మధ్య తన ఆర్థిక మంత్రిని తొలగించిన తర్వాత ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నవంబర్‌లో కూలిపోయింది జర్మనీ ఆర్థిక వ్యవస్థ వరుసగా రెండవ సంవత్సరం క్షీణించింది. బుధవారం విడుదల చేసిన ప్రాథమిక అధికారిక డేటా నుండి ఈ సమాచారం అందింది. ఆర్థిక వ్యవస్థ ప్రధాన సమస్యగా ఉన్న జర్మనీ ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఈ గణాంకాలు విడుదలయ్యాయి. జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఐరోపాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2023లో తగ్గుదల తర్వాత జర్మనీ స్థూల దేశీయోత్పత్తి (ఉఆఖ) గత సంవత్సరం 0.2 శాతం తగ్గిందని ఫెడరల్ స్టాటిస్టికల్ ఆఫీస్ తెలిపింది.జర్మనీ ఆర్థిక వ్యవస్థ బాహ్య షాక్‌లు, దేశీయ సమస్యలతో బాధపడుతోంది. వీటిలో రెడ్ టేప్, నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉన్నాయి. దీనిని ఎలా పరిష్కరించాలో రాజకీయ నాయకులు పలుపలు విధాలుగా ఆలోచిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను ఎలా పునరుద్ధరించాలనే దానిపై భిన్నాభిప్రాయాల మధ్య తన ఆర్థిక మంత్రిని తొలగించిన తర్వాత ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నవంబర్‌లో కూలిపోయింది. దీని కారణంగా, ఫిబ్రవరి 23న షెడ్యూల్ కంటే ముందుగానే ఎన్నికలు జరుగుతాయి. తదుపరి ప్రభుత్వానికి నాయ కత్వం




వహించే పోటీదారులు ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి విరుద్ధమైన ప్రతిపాదనలను ముందుకు తెచ్చారు. జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఎందుకు సంక్షోభంలో ఉంది?: యూరప్‌లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీ ఈ రోజుల్లో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటోంది. దీనికి ప్రధాన కారణాలు ప్రపంచ ఆర్థిక మందగమనం, ఇంధన సంక్షోభం, అంతర్గత నిర్మాణ సమస్యలు. ఇంధన సంక్షోభం: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత సహజ వాయువు సరఫరాలు తగ్గాయి. ఇంధన ధరలు పెరగడం వల్ల పరిశ్రమల ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి, వాటి పోటీతత్వం తగ్గింది. ప్రపంచ డిమాండ్ తగ్గుదల: జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ఎగుమతులపై ఆధారపడి ఉంది. కానీ ప్రపంచ మందగమనం, చైనా వంటి ప్రధాన మార్కెట్లలో తక్కువ డిమాండ్ కారణంగా ఆటోమొబైల్, యంత్రాలు, ఎలక్ట్రానిక్స్ రంగాలు ప్రభావితమయ్యాయి. సరఫరా గొలుసు సమస్యలు: ూాఎఎఆ-19 మహమ్మారి నుండి ముడి పదార్థాల సరఫరాలో జాప్యం, పెరుగుతున్న ఖర్చులు పరిశ్రమలను దెబ్బతీశాయి. జనాభా సంక్షోభం: వేగంగా వృద్ధాప్యం చెందుతున్న జనాభా శ్రమశక్తిని తగ్గిస్తోంది. కొత్త తరం కొరత, పెరుగుతున్న సామాజిక సంక్షేమ వ్యయం ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి. ద్రవ్యోల్బణం, వినియోగదారుల వ్యయం తగ్గుదల: ఇంధనం, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వినియోగదారుల డిమాండ్‌ను బలహీనపరిచింది. దీనికి పరిష్కార మార్గాలు: జర్మనీ తన ఇంధన వనరులను వైవిధ్యపరచాలి, పునరుత్పా దక ఇంధనంలో పెట్టుబడులను పెంచాలి. కొత్త సాంకేతికతలు, నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెట్టడం ద్వారా పరిశ్రమలను బలోపేతం చేయవచ్చు. అలాగే, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంటుంది. అంతర్గత డిమాండ్‌ను పెంచాల్సి ఉంటుంది...ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడానికి జర్మనీ ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక సంస్కరణలు అవసరం.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com